VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 20

విశాలాంధ్ర

702971

నంపుటి 19 నంచిక 5] విజయవాడ 24—3—1969 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" సర్క్యులేషన్ పెంపుదల

ఉద్యమం నందర్భంగా ఫిబ్రవరి 15 నుండి మార్చి 31 వరకు "విశాలాంధ్ర" చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40—00	....	రు. 55—00
6 నెలలకు	20—00	....	28—00
3 నెలలకు	11—00	....	14—00
నెలకు	3—75	....	5—00

నౌక బ్రద్దలై 20 మంది మృతి

న్యూఢిల్లీ, మార్చి 22

మెల్‌బోర్నుకు ఆగ్నేయంగా 200 కిలోమీటర్ల దూరంలో ఆస్ట్రేలియా సర్వేనౌక ఒకటి బ్రద్దలై 20 మంది చనిపోయినట్లు నేటిరాత్రి ఆస్ట్రేలియా రేడియో ప్రసారం చేసింది.

అన్వేషణ నిమిత్తం ఈ నౌక ప్రేలుడు పదార్థాలతో వంప బడిందని రేడియో పేర్కొన్నది.

చైనా కవ్వింపు చర్యలపై వార్సా రాజ్యాల ఏకగ్రీవ ఖండన

తూర్పు జర్మనీ అధ్యక్షులు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ వెల్లడి

తూర్పు బెర్లిన్, మార్చి 23

సోవియట్ సరిహద్దుల్లో ఘర్షణలను రెచ్చగొడుతున్న చైనా వైఖరిని గత సోమవారం బుడాపెస్టులో సమావేశమైన వార్సాఒప్పందందేశాల శిఖరాగ్రసభ ఏకగ్రీవంగాఖండించిందని తూర్పు జర్మనీ అధ్యక్షులు హెర్‌వాల్టర్ ఉల్బ్రిక్ట్ అన్నారు.

చైనా కవ్వింపు చర్యలు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి చీలిక హానిచేస్తున్నాయని నిన్న యిక్కడ ఆయన అఖిలపక్ష జాతీయ సంఘటన సమావేశంలో ప్రసంగించారు.

చైనా కవ్వింపు చర్యలను ఖండిస్తూ సమావేశం ఏకగ్రీవంగా ఖండించింది. చైనా చర్యలు దురాక్రమణ వైఖరిని పోలియున్నాయని స్పష్టంగా దోరయిస్తుంది అని ఆయన అన్నారు.

సోషలిజానికి అనుకూలంగా ప్రస్తుత పరిస్థితులు లేనందున ప్రధాన కారణం చైనా చర్యలేనని ఆయన అన్నారు.

సోవియట్, చైనా సరిహద్దు ఘర్షణ దురదృష్టకరం

శ్రీ నంబూద్రిపాద్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 22

సోవియట్-చైనాల మధ్య ఇటీవల సంభవించిన సరిహద్దుఘర్షణ దురదృష్టకరమైనదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

ఏ సరిహద్దు ఘర్షణ అయినా దురదృష్టకరమైనదేనని. ప్రత్యేకించి రెండు సోషలిస్టు దేశాలమధ్య సరిహద్దుఘర్షణ మరింత దురదృష్టకరమైనదని ఆయన తెలిపారు.

ధారత్ - చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనడానికి ధారత్ చైనాలమధ్య చర్చలు జరగాలని తాను డిమాండ్ చేస్తున్నట్లుగానే సోవియట్-చైనాలమధ్యకూడ చర్చలు జరగాలని తాను సూచిస్తున్నానని అన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ పై పెకింగ్ రేడియో చేస్తున్న విమర్శను ఒక విలేకరి ఉదహరించగా. చైనా - సోవియట్ రెండువైపుల నుంచి తనమీద విమర్శలు వస్తున్నాయని ఆయన అన్నారు.

8 రాష్ట్రాలలో నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికిరుణాలు

న్యూఢిల్లీ, మార్చి 23

కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ 8 రాష్ట్ర ప్రభుత్వాలకు కలిపి రు. 7.5575 కోట్ల అప్పును మంజూరు చేసింది. యీ మొత్తం ఆయా రాష్ట్రాలు తమకు కావలసిన నీటి పారుదల పథకాలకు వినియోగించు కుంటాయి. దీనిపై సంవత్సరానికి కొన్ని శాతం వడ్డీతోవారు తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

రాంగంగా ప్రాజెక్టుకు ఖర్చు పెట్టడానికి గాను ఉత్తర ప్రదేశ్‌కు రు. 3.92 కోట్లు కేటాయించబడింది. ఈ మొత్తంలో యీ ప్రాజెక్టుకు యింతవరకు కేటాయించిన సొమ్ము రు. 21.21 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వరకు యీ సొమ్ము కేటాయింపులు జరిగాయి.

బర్మా దళాల చేతిలో 200 మంది అజ్ఞాత నాగాలవధ

కొహిమా, మార్చి 23

చైనాలో శిక్షణ పొందిన 200 మంది అజ్ఞాత నాగాలు, బర్మా సరిహద్దు దళాలచేతిలో గాయపడటంకాని, మరణించటంకాని జరిగింది.

ఇక్కడకు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం గత అక్టోబర్ మాసంనుండి ఎగువ బర్మా ప్రాంతాలలో జరిగిన ఘర్షణలలో ఈనష్టాలు జరిగినట్లు తెలుస్తుంది.

1967 అక్టోబర్ నుండి చైనాలో శిక్షణ పొందివస్తున్న 800 మంది అజ్ఞాత నాగాల నుండిబర్మా సైనికులు పెద్ద మొత్తంలో సైనికసామాగ్రిని పట్టుకోవటం జరిగింది.

వాల్లవ ప్రణాళికలో

7లక్షల కొత్త టెలిఫోన్ లైనులు

డెహ్రాడూన్, మార్చి 23

వాల్లవ ప్రణాళికలో 7 లక్షల కొత్త టెలిఫోన్ లైనులు వేయనున్నట్లు టెలిఫోన్ డైరెక్టరు శ్రీ బి. సి. గుప్తా నిన్న పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

టెలీకమ్యూనికేషన్ లకు రు. 450 కోట్లు వాల్లవ ప్రణాళికలో కేటాయించనున్నట్లు ఆయన తెలియజేశారు. అప్పటికి 10 లక్షల మంది టెలిఫోన్ కనక్షన్స్ కొరకు దరఖాస్తులు పెట్టుకోవచ్చని ఆయన చెప్పారు.

సరిహద్దుప్రాంతాలలో మైక్రోవేవ్‌లింక్సు ఏర్పాటు చేసే విషయానికి సమాచార మంత్రిత్వశాఖ ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చెప్పారు. దేశం మొత్తంమీద 900 కిలో మీటర్ల వరకు మైక్రోవేవ్‌లింక్సు వేయవచ్చని శ్రీగుప్తా తెలియజేశారు. డెహ్రాడూన్ ప్రాంతంలో డైల్‌చేసే పద్ధతిని ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. వచ్చే డిసెంబరు నాటికి మైక్రోవేవ్‌లింక్ పద్ధతిని డెహ్రాడూన్‌నుంచి ముస్సూరి, ముజఫర్‌నగర్, హరిద్వార్, ఢిల్లీలకు ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.

పుగాకు నిల్వల విడుదలకై డిమాండ్

కేంద్ర విదేశీ వాణిజ్య మంత్రితో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి వర్గం భేటీ

న్యూఢిల్లీ, మార్చి 23

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయదార్లవద్ద నిల్వవున్న వర్జీనియా పొగాకును విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ పుగాకు ఉత్పత్తిదార్ల ప్రతినిధివర్గం నేడిక్కడ విదేశీ వాణిజ్యం, సరఫరాల మంత్రి శ్రీ బి. ఆర్. భగత్‌ను కలుసుకున్నది.

వారం రోజుల లోపుగా నిల్వలను స్వాధీనం చేసుకోవటంలో ప్రభుత్వం వైఫల్యం వెంటనే ఒకటవ, రెండవ గ్రేడుల పొగాకు నాశనమవుతుందని, తత్ఫలితంగా వ్యవసాయ దార్లకు కష్టనష్టాలు సంభవించవచ్చునని ప్రతినిధివర్గం తెలిపింది.

పొగాకు ఉత్పత్తి దార్లకు, వ్యాపారస్తులకు సహాయపడేందుకు ఈ యేడాది పొగాకు మార్కెట్టులోకి ప్రవేశించడానికి ప్రభుత్వ వాణిజ్యకార్పొరేషన్ తన అశక్తతను వ్యక్తం చేసిందని పుగాకు ఉత్పత్తిదార్ల సంఘం అధ్యక్షులు శ్రీ డి. వీరయ్య నేడొక ప్రకటనలో తెలిపారు.

వివిధ జిల్లాలలో అమ్మకం కాకుండా రు. 10 కోట్ల పుగాకు నిల్వఉన్నదని ఆయన తెలిపారు.

పుగాకు నిల్వలను ప్రభుత్వ వాణిజ్య సంస్థ కొనుగోలు చేయనిపక్షంలో తీవ్ర పరిణతి యేర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

బి. కె. డి. అధ్యక్ష పదవికి శ్రీ సిన్హా రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 23

భారతీయ క్రాంతిదళ అధ్యక్ష పదవి నుండి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా వైదొలగారు.

ఆయన స్థానంలో శ్రీ చరణ సింగ్‌ను బి. కె. డి. నూతన అధ్యక్షునిగా ఎన్నుకోవటం జరిగింది.

గత రెండురోజులుగా జరుగుతున్న బి. కె. డి. జాతీయ కార్యవర్గ సమావేశం ఈ రోజు యిక్కడ ముగిసింది. ఆరోగ్య కారణాలపై చేసిన శ్రీ సిన్హా రాజీనామాను కార్యవర్గం ఆమోదించింది.

రాష్ట్రపతి జీవితంపై హిందీ పుస్తకం

న్యూఢిల్లీ, మార్చి 23

రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జీవితంపై రచించిన హిందీ పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి శ్రీ మూర్తీ దేవాయి నేడిక్కడ విడుదల చేశారు.

పుస్తకం పేరు "డాక్టర్ జాకీర్‌హుస్సేను వ్యక్తిత్వ ఔర్ విచార్" ఈ పుస్తకాన్ని రాధావల్లభ్ వర్మ రచించారు. రాష్ట్రపతి 72 వ జన్మదినోత్సవం సందర్భంగా విడుదల చేయవలసినప్పటికీ, శ్రీ జాకీర్‌హుస్సేన్ అనారోగ్యకారణాలవల్ల ఈ రోజుకు వాయిదా వేయడం జరిగింది.

కమ్యూనిజాన్ని అపఖ్యాతి పాల్జేస్తున్న చైనా

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ విమర్శ

పారిస్, మార్చి 22

రాజకీయ, సాంఘిక, జీవన స్థితిగతులను సైనికపరం చేయడంద్వారా చైనా కమ్యూనిజాన్ని అపఖ్యాతి పాల్జేయుచున్నదని నేడు ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ విమర్శించింది.

మావోయిజం సాగిస్తున్న జాతి దురహంకారం, దుస్సాహసిక విధానాలు పథకం ప్రకారం సోవియట్ కమ్యూనిస్టుపార్టీపై దాడిచేయడం; సరిహద్దులను ఉల్లంఘించడం మొదలగు చర్యల మూలంగా సోషలిజం ఖననాలకు తీసిన నిష్టం కల్గుతున్నదని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక లా'హ్యూమానైట్' పేర్కొన్నది.

ఒకవైపు వియత్నాం ప్రజలపై అమెరికా సామ్రాజ్యవాదులు దురాక్రమణ కొనసాగిస్తుండగా యూరప్‌లో ఉద్రిక్తతతీవ్రంగా వున్న సమయంలో పెకింగ్ నాయకులు అంతర్జాతీయ అభివృద్ధి నిరోధక చర్యలను పాల్పడి సామ్రాజ్యవాదుల ఉద్దేశాలను నవల మొనర్చారని ఆ ప్రకటన పేర్కొన్నది.

ప్రధాని అభిప్రాయానికి అజయ్‌ముఖర్జీ హర్షం

కేంద్ర రాష్ట్ర సంబంధాల అధ్యయనం విషయంపై

కలకత్తా, మార్చి 22

దేశంలో మారిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర సంబంధాలను జాగ్రత్తగా అధ్యయనం చెయ్యవలసిన ఆవశ్యకత కలదని నిన్న జరిగిన జాతీయ సమైక్యతా మండలి సమావేశంలో ప్రధాని వెలిబుచ్చిన అభిప్రాయానికి బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ హర్షం తెలియజేశారు.

ఇందిరాగాంధి అభిప్రాయాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని ఒక పత్రికా విలేకరికి సమాధానం చెబుతూ అజయ్ ముఖర్జీ అన్నారు. కేంద్ర - రాష్ట్ర సంబంధాల అభివృద్ధికి వెంటనే చర్యలు జరపవలసిన ఆవశ్యకత కలదని ఆయన అన్నారు.

కేంద్రంనుండి ఎక్కువగా నిధులు, అధికారాలు రాష్ట్రాలందు కాంగ్రెసేతర ప్రభుత్వాల సమన్వయ కమిటీ ఏర్పరచాలని జాతీయ సమైక్యతా మండలి సమావేశంలో ప్రతిపాదనను అజయ్‌ముఖర్జీ గుర్తు చేసి అది జరిగితే, కేంద్రంనుండి పేదగా కూర్చోవలసిన అవసరం తమకు ఉండదని ఆయన అన్నారు.

రామచంద్ర గుహ రాజీనామా ఉపసంహరణ

కలకత్తా, మార్చి 23

విశ్వవిద్యాలయనిర్వహణ సంస్థ కోరికపై నిన్న జాదవపూర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీ రామచంద్ర గుహ రాజీనామాను ఉపసంహరించుకున్నారు.

డిసెంబరు నెలలో విద్యార్థులు ప్రదర్శనలుచేసినందుకు శ్రీ గుహ 9 మంది విద్యార్థులకు "షోకాజ్ నోటీసులిచ్చారు. అందుకు విద్యార్థులు శ్రీ గుహను ఘెరావ్ చేశారు. దానికి కారణంగా మార్చి 6 తేదీన తన రాజీనామాను సమర్పించారు.

రాజస్థాన్‌లో యశదం, సీసం నిధులు

న్యూఢిల్లీ, మార్చి 23

రాజస్థాన్‌లోని జవార, దారిబా, రాజ్‌పురా ప్రాంతాలలో యశదమూ, సీసము నిధులు కనుగొనబడ్డాయి. ఇక్కడ యేటా 80 వేల నుండి ఒక లక్ష టన్నుల లోహం ఉత్పత్తి చేయవచ్చు.

రాజ్‌పురాలో 50 వేల టన్నుల లోహం ఉత్పత్తి చేయవచ్చు. ఇప్పుడు యశదలోహం 88 వేల టన్నుల వరకు అవసరముంది. 1970-71నాటికి ఈలోహపు అవసరం 1,06500 టన్నుల వరకు పెరగవచ్చు. 1973-74కు 1,41,700 టన్నులకు పెరుగుతుంది.

బెంగాల్ వరద బాధితులకు ఢిల్లీ విద్యార్థుల విరాళం

న్యూఢిల్లీ, మార్చి 23

బెంగాల్‌లోని వరదబాధితుల సహాయార్థం ఢిల్లీకళాశాల విద్యార్థులు రు. 500 లు విరాళం ఇచ్చారు.

ఈ మొత్తం బెంగాల్ వరదబాధితుల సంఘం అధ్యక్షురాలైన శ్రీమతి సుచేత కృపలానీకి అందజేస్తారు.

మాల్డా సరిహద్దుల్లో కాల్పులు

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళంచే

కలకత్తా, మార్చి 23

ఎటువంటి కవ్వింపు చర్యలు లేకుండానే తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌దళం నిన్న మాల్డా సరిహద్దులో కాల్పులు సాగించినట్టు నేడిక్కడకు అధికారరీత్యా తెలియవచ్చింది.

పాకిస్తాన్ రైఫిల్స్ దళం కాల్పులు నిన్న ఉదయంనుంచి ప్రారంభించి అర్ధరాత్రి వరకు కాల్పులు సాగించినట్టు, మోర్టార్లను కూడా ఉపయోగించినట్టు అధికారులు పేర్కొన్నారు.

భారత సరిహద్దు దళాలలో ఎవరూ గాయపడలేదు.

నేటి ఉదయం పరిస్థితి ప్రశాంతంగానే వుంది.

సెక్టర్ కమాండర్ల సమావేశం రేపు మాల్డాలో జరుగుతుంది.

ప్రధాని ఇంటిముందు తెలంగాణా ఎన్. జి. వో ల నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, మార్చి 22

తెలంగాణా ప్రజల సమస్యలను కేంద్రం పరిష్కారం చేయకపోతే ఏప్రిల్ మూడవ వారంనుండి ప్రధాని యింటిముందు నిరాహార దీక్ష చేయడానికి 25 మంది తెలంగాణా ఎన్. జి. వో కార్యకర్తలు సిద్ధంగా వున్నారని యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోను నేడిక్కడ ప్రకటించారు.

రేపటినుండి మరో 300 మంది తెలంగాణా ఎన్, జి, వోలు జట్లవారి నిరాహార దీక్షలు తెలంగాణా అంతటా జరుపుతారు. ఏప్రియల్ 7 వ తెలంగాణా సమ్మె జరుగుతుంది.

శ్రీ అమోను ప్రధానిని, దేశీయాగం మంత్రిని కల్సుకునేందుకు ఢిల్లీ వచ్చారు. ఢిల్లీ పర్యటనకు విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణా సమస్యను పరిష్కరించడానికి ఒక అధికారం గలిగిన సుప్రీంకోర్టు న్యాయమూర్తిని నియమించవలసిందిగా ప్రధానిని కోరగలనని చెప్పారు.

కేంద్రప్రభుత్వ చర్యలకు నిరసనగా 'మే'డేరోజున పార్లమెంటుకు కార్మికులచే మహాజరు

అఖిలభారత ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, మార్చి 23

కార్మికుల ప్రాథమిక హక్కులను కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నందుకు నిరసనగా మేడే రోజున ట్రేడ్ యూనియన్లు పార్లమెంటు ఒక మహాజరును సమర్పించనున్నాయి.

మహాజరు సమర్పించేరోజున భారత రాజధాని ఢిల్లీలో దాదాపు 5,000 ట్రేడ్ యూనియన్ల నాయకత్వాన 50 వేలమంది ప్రదర్శనలు జరుపుతారని కేంద్ర ట్రేడ్‌యూనియన్ సంస్థలూ, నేషనల్ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్‌లు ఏర్పాటుచేసిన కమిటి కన్వీనర్ శ్రీ సతీష్‌లూంబా నేడు యిక్కడ ప్రకటించారు.

ఈ యూనియన్ల సమైక్య అంతర్జాతీయ కార్మిక సంస్థకు ఫిర్యాదు అందజేయబడుతుంది. కేంద్ర ప్రభుత్వంపై చర్యలు చేసిన ఆరోపణల విచారణకై ఒక కమిషన్‌ను నియమించాల్సిందిగా అందులో అంతర్జాతీయ కార్మిక సంస్థను కోరటం జరుగుతుంది, సెప్టెంబరు, 10 సమ్మె దినంగా కేంద్రప్రభుత్వం కార్మిక సంఘాల స్వేచ్ఛను హరించింది. సంఘాలను ఏర్పాటు చేసుకునేందుకు 1948 లో జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించింది సమిష్టి సంప్రదింపులు జరుపుకునేందుకు 1949 లో జరిగిన ఒప్పందాన్ని త్రోసిపుచ్చింది కేంద్రప్రభుత్వంపై కార్మికులు జేస్తున్న ప్రదానఫిర్యాదులు.

ప్రైవేటు పాఠశాలల టీచర్ల సర్వీసు భద్రతకు కమిటీ

తమిళనాడు ప్రభుత్వంచే

మద్రాసు, మార్చి 22

ప్రైవేటు మేనేజిమెంటు క్రింద పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సర్వీసు భద్రతకు మార్గాన్వేషణకై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసేసున్నట్లు తమిళనాడు విద్యామంత్రి శ్రీ ఎస్. మాదవన్ నేడు తెలిపారు.

మద్రాసు ఉపాధ్యాయుల గిల్డ్ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సర్వీసులు సంబంధించిన నిబంధనలను అమలు చేయడంలో కొన్ని ప్రైవేటు మేనేజిమెంటులు ఉల్లంఘిస్తున్నాయన్నారు. మేనేజిమెంటు అక్కడ కొన్నంతగా ఉపాధ్యాయుల సర్వీసు స్థితి గతులు ప్రైవేటు మేనేజిమెంట్లపైన ఆధారపడి లేదన్నారు.

చతుర్థ ప్రణాళికలో

సహకార సంఘాలకు అదనపు వనరులు

కేంద్రమంత్రి శ్రీ గురుపాదస్వామి వెల్లడి

హైదరాబాద్, మార్చి 23

చతుర్థ ప్రణాళికలో సహకార సంఘాలకు అదనపు వనరులు సమకూర్చటం జరుగుతుందని కేంద్ర సహకారశాఖా స్టేట్ మంత్రి శ్రీ యం, యస్, గురుపాదస్వామి నేడిక్కడ తెలియ చేశారు.

దీనివలన సహకార సంఘాలు తమ బాధ్యతలను మరింతగా నిర్వహించవచ్చునని శ్రీ స్వామి అన్నారు.

కోఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజి విద్యార్థుల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటయిన సభలో ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రస్తుతం సమకూరుస్తున్న వనరులు సరిపోవనేవిషయం వాస్తవమేనని అన్నారు.

అందువలన ప్రభుత్వం సమకూర్చే వనరులేకాక సహకార సంఘాలు, అదనపు వనరులను సమకూర్చుకోవాలని కోరారు.

ధరలను అదుపులో పెట్టడంలో సూపర్ బజారులు విజయవంతంగా పనిచేస్తున్నాయని శ్రీ గురుపాదస్వామి అన్నారు. చతుర్థ ప్రణాళికలో గ్రామాలలో అమ్మకపు అవకాశాలను పటిష్టపరచటం, మెరుగుపర్చటం జరుగుతుందని అన్నారు.

చతుర్థ ప్రణాళికాంతానికి 95 శాతం గ్రామాలలో సహకార వాణిజ్యసంఘాలను ఏర్పరచడం జరుగుతుందని తెలియజేశారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్రమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విషయంలో జాతీయ కోఆపరేటివ్ యూనియన్ అనక్తిమపెంచడంలేదనే అభిప్రాయం వుందని అన్నారు. ఈ అభిప్రాయాన్ని తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సోడా ధర 3 పైసలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 22

విజయవాడలో నేడు కొందరు సోడాను మూడుపైసలకు అమ్మడం ప్రారంభించారు. ఇటీవల బడ్జెట్ ప్రభావం వల్ల సోడా ధరను 7 పైసలకు పెంచాలని సోడా వర్తకుల సంఘం నిర్ణయించినట్లు తెలియవచ్చింది. అయితే సోడాను బళ్ళలో పెట్టుకుని అమ్మేవారు ఎప్పటిలాగే సోడాను 5 పైసలకే అమ్మాలని వాదించి వారు ఆ విధంగానే అమ్మడం ప్రారంభించారు. ఇప్పుడు పోటీకిగాను ఆ మిగిలినవారు నేడు సోడాను 3 పైసలకే అమ్మడం సాగించారు.

సోడాను 5 పైసలకు అమ్మాలన్న వారు ఆ విధంగా ప్రచారంచేస్తూ నేడు ప్రదర్శన సాగించారు. నేడు విజయవాడలో కొందరు రెండు పైసలకు, ఒక్క పైసాకుకూడా సోడాలు అమ్మారు.

ప్రభుత్వ కమిటీలకు రాజీనామా

రాజస్థాన్ ప్రతిపక్షాల హెచ్చరిక

జైపూర్, మార్చి 23

బెరి కమిషన్ నివేదికను అమలు జరపనట్లయితే ప్రభుత్వం నామినేట్ చేసిన వివిధ కమిటీలకు రాజీనామా చేయగలమని రాజస్థాన్ శాసనసభ ప్రతిపక్ష నాయకులు నేడు హెచ్చరించారు.

గత మూడురోజులుగా జరుగుతున్న ధర్నాపై సమీక్షించిన 13 మంది సభ్యుల ప్రతిపక్షాల కార్యాచరణ సమితి ఈ నిర్ణయాన్ని చేసింది.

నివేదికను అమలు జరపాలని ప్రతిపక్షాలు జరుపుతున్న శాంతి యుత ఆందోళనను బలపరచవలసిందిగా కార్యాచరణ సమితి ప్రజలకు విజ్ఞప్తిచేసింది.

బెరి కమిషన్ నివేదిక ను అమలుపరచి, రద్దుచేయిన సుప్రీంకోర్టు జడ్జీచే విచారణ జరిపించి, బాధ్యులయిన అధికారులను శిక్షించాలని కార్యాచరణసమితి కోరుతున్నదని ప్రతిపక్షం కోర్కెలు అమోదించేంతవరకు ధర్నా కొనసాగుతుందని జనసంఘ్‌కు చెందిన శాసన సభ్యులు శ్రీ అగర్వాల్ తెలియచేశారు.

జంట నగరాలలో

300 బోగస్ రేషన్ కార్డులు పట్టివేత

నిఘా శాఖ దాడులలో

హైదరాబాద్, మార్చి 23

హైదరాబాద్ నిఘాశాఖ దాడాపు 300 బోగస్ రేషన్ కార్డులను కనుగొని వాటిని వశపరచు కున్నది.

రేషన్ కార్డులు వున్న కొంతమంది కార్డులను తనఖాపెట్టటం జరిగినట్లు దర్యాప్తు సందర్భంగా బయటపడింది అని నిఘా శాఖ సూపరింటెండెంట్ శ్రీ .జి. గుర్నాథరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియచేశారు. తప్పుడు సమాచారాన్ని అందచేయడం ద్వారా బోగస్ రేషన్ కార్డులను కొంతమంది పొందుతున్నారని, ఒక పద్ధతి ప్రకారం దానిని నిర్వహిస్తున్నారని ఆయన తెలియచేశారు.

జంట నగరాలలో బోగస్ కార్డులు పేల సంఖ్యలో పుంజుకున్నాయని అన్నారు.

గత రెండు మాసాలలో ఆహారవస్తువుల నిలింధనలను దిక్కరించిన 405 మంది దొంగరవాణా దారులను పట్టుకొనటం జరిగిందని శ్రీ గుర్నాథరావు తెలియచేశారు. ఈ సందర్భంగా రు. 11.2 లక్షల విలువచేసే 4,603క్వింటాళ్ళ ఆహార ధాన్యాలను పట్టుకోవడం జరిగిందని ఆయన అన్నారు. గత 10 మాసాలలో యిప్పటివరకు 53,000 క్వింటాళ్ళ ఆహార ధాన్యాలను పట్టుకోవటం జరిగింది. ఆహార ధాన్యాలతో కలిసి ఈ కాలంలో నిఘాశాఖ మొత్తం 64.83 లక్షల రూపాయల విలువచేసే వస్తువులను పట్టుకొన్నదని శ్రీ గుర్నాథరావు అన్నారు.

ఉస్మానియా విద్యార్థులకు స్వర్ణపతకాలు

బి. ఏ. మొదటి తరగతిలో ఉత్తీర్ణులైనవారికి

హైదరాబాద్, మార్చి 22

ప్రతి సంవత్సరం మార్చి లేక ఏప్రిల్‌లో జరిగే బి. ఏ ఫైనల్ పరీక్షలలో ఆప్షనల్ పబ్లిక్షలు మొత్తం 60 శాతం మార్కులు తక్కువ కాకుండా తెచ్చుకుని మొదటి తరగతిలో ఉత్తీర్ణులైన వారికి పది స్వర్ణ పతకాలు బహూకరించాలని సిండికేట్ చేసిన తీర్మానాన్ని ఉస్మానియా విశ్వ విద్యాలయ సెనేట్ నేడు ధృవీకరించింది.

అరబిక్, ఎకనమిక్స్, హిందీ, కన్నడ, మరాఠీ, పర్షియన్, తత్వశాస్త్రం, సంస్కృత, తెలుగు, ఉర్దూలలో స్వర్ణ పతకాలు బహూకరించబడుతాయి.

ఇందుకోసం ప్రతి పతకానికి రు. 3.0 00 చొప్పున, రు. 30,000 ధర్మాదాయ సంస్థ కార్యదర్శి యిచ్చారు.

మంత్రులపై టోమాటాలు

ప్రత్యేక తెలంగాణా విద్యార్థుల శ్రీవిజయ భాస్కరరెడ్డి, శ్రీ గురుపాదస్వామి ప్రసంగిస్తూన్న వేదికపై కుళ్ళిపోయిన టోమాటాలు, కోడిగుడ్లు విసిరి వేశారు.

ఇందుకు బాధ్యులయిన విద్యార్థులను పోలీసులు కస్టడీలో తీసుకున్నారు.

గురుమూర్తిపై ఐస్‌క్రీమ్

నేడిక్కడ జరిగిన ఒక సమావేశంలో పాల్గొన్నరాష్ట్రపరిశ్రమల శాఖామంత్రి శ్రీగురుమూర్తిపై దాదాపు 20 మంది ప్రత్యేకతెలంగాణా వాదులు ఐస్‌క్రీమ్ విసిరివేశారు.

సమావేశంలో కేంద్రమంత్రి శ్రీ గురుపాదస్వామికూడా పాల్గొన్నారు.

శ్రీ గురుపాదస్వామి ప్రసంగం అయిపోయినతరువు నిశ్శబ్దంగా కూర్చున్న విద్యార్థులు శ్రీ గురుమూర్తి ప్రసంగాన్ని ప్రారంభించటంలో వినాదాయచేస్తూ అల్లరి ప్రారంభించారు. తరువాత విద్యార్థులు ఐస్‌క్రీమ్ కప్పులను వేదికపై విసిరివేశారు.

ఐస్‌క్రీమ్ కప్పులు వేదిక మీదకూ పోవడం వలన ప్రేక్షకులపై ఐస్‌క్రీమ్‌పడి బట్టలన్ని పాడయి పోయాయి.

విద్యార్థుల అభిప్రాయాన్ని కేంద్రానికి తెలియ చేయవలసిందిగా ఒక విద్యార్థి కేంద్ర మంత్రి శ్రీ గురుపాద స్వామిని కోరారు. విద్యార్థులు కావాలనుకుంటే మంత్రులను, వారి గృహాలను దగ్ధం చేయగలరని ఆ విద్యార్థి అన్నాడు. అయితే తాము వాటికి సిద్ధంగా లేమని తెలియ చేశారు.

ఏలూరులో టీచర్ల ధర్నా

ఏలూరు, మార్చి 22

జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యాన నేడు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 100 మంది ధర్నా జరిపారు.

జిల్లాలో పలుచోట్ల నుండి వచ్చిన ఉపా

(మిగతా 3 వ పేజీలో)

విశాలాంధ్ర

1969 మార్చి 24 సోమవారం

మద్యనిషేధచట్టం రద్దుకు డి. ఎం. కె. నిర్ణయం

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తమ రాష్ట్రంలో మద్యనిషేధ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించబోతున్నట్లుగా ప్రకటించారు. ఈ చట్టం అమలుపర్చే కంటే ఉల్లంఘనే హెచ్చుగా జరుగుతున్నదని కూడ అభిప్రాయం వెల్లడించారు. అలాంటపుడు ఏడాదికి రు. 40 కోట్లు ఆదాయం తెచ్చే ఒనరును వృథాగా పాడుచేసుకోవడం ఎందుకని ప్రశ్నించుతున్నారు.

అంతేకాదు. ప్రస్తుతం తమ రాష్ట్రంలోని జైళ్ళలో వున్న ఖైదీలలో నూటికి 70 మంది మద్యనిషేధచట్టం క్రింద శిక్షితులైన వారేనట. జైళ్ళలో వీరికొరకు ప్రతినెలా రు. అదనంగా 30 లక్షలు ఖర్చవుతూందని కూడ కరుణానిధి వెల్లడించినట్లుగా బ్లిట్జ్ పత్రిక ప్రకటించింది.

మద్యనిషేధంవల్ల తమ రాష్ట్రానికి వచ్చే నష్టంలో సగం అనగా 20 కోట్ల రూపాయలను కేంద్రప్రభుత్వం భరించాలని శ్రీ కరుణానిధి లోగడ హెచ్చరించారు. దానికి అనుకూల సమాధానం ఏదీ కేంద్రప్రభుత్వంనుంచి రాదని తేటతెల్లమయినందున, తమంతట తామే డి. ఎం. కె. మంత్రివర్గం మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేయక తప్పదనే నిర్ణయానికి వచ్చింది.

త్రాగుడు మానవుల దురలవాట్లలో ఒకటనడంలో సందేహంలేదు. కాని నిషేధ చట్టంద్వారా అది ఏమాత్రం తొలగిపోలేదు. నాటు సారా కాపు గృహ పరిశ్రమగా తయారయింది. చట్టాన్ని ఉల్లంఘించుతూ మత్తుపదార్థాల అమ్మకం విరివిగా సాగిపోతున్నది. పోలీసులు, ప్రభుత్వ వుద్యోగులు ఈ వ్యాపారస్తులతో లాలూచీ పడుతున్నారు. దొంగసారా కేసులు పెట్టడం, కొందరిని జైళ్ళకు పంపడం కూడ కేవలం తంతు; అవినీతి కుంభకోణంలో భాగాలు మాత్రమే! అలాంటపుడు ఈ దగుల్బాజీ వ్యాపారాన్ని ఎంత శీఘ్రంగా తుదముట్టించితే అంతమంచిది.

కాబట్టి తమిళనాడు మంత్రివర్గం మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేసేందుకు నిర్ణయించడం హర్షదాయకమే. మహారాష్ట్రలోని కాంగ్రెసు మంత్రివర్గం యిదివరకే అలా నిర్ణయించింది. మైసూరు కాంగ్రెసు మంత్రివర్గం అదే ఆలోచనలో వుంది. ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం మాత్రం ఇంకా మీనమేషాలు లెక్కించుతూ ఆర్థికమంత్రి మురార్జీ దయాదాక్షిణ్యాల కొరకు ఎదురు చూస్తున్నది. ప్రస్తుత పరిస్థితులలో మద్యనిషేధ చట్టాన్ని కొనసాగించుతూ, కనీసం రు. 20 కోట్ల ఆదాయాన్ని వృథాగా మంటకలపడంకంటే మూర్ఖత్వం మరొకటి వుండబోదు.

ఆంధ్రప్రదేశ్‌లో భాగమైన తెలంగాణాలో ఎలాగూ ఈ చట్టం అమల్లోలేదు. తమ ప్రాంతంలో వచ్చే అదనపు ఆదాయాన్ని ఇతర ప్రాంతాల్లో ఖర్చుచేస్తున్నారనీ, తెలంగాణాకు అన్యాయం జరుగుతోందనీ ఆందోళన తెలంగాణా వ్యాప్తంగా వుంది. దీనిని తొలగించేందుకు తెలంగాణా అభివృద్ధికి తక్షణం చర్యలు తీసికోవాలనేది తెలుగుజాతి యావత్తు కర్తవ్యం. అందుకు రాష్ట్రప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవాలంటే ఆంధ్రప్రాంతాలలోవున్న మద్యనిషేధ చట్టాన్ని వెంటనే రద్దుచేయడం అవసరం.

తద్వారా వచ్చే ఆదాయాన్ని వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా తెలంగాణా అభివృద్ధికి వెంటనే వినియోగించేందుకు పూనుకోవాలి. ప్రస్తుతం వివిధ ప్రాంతాల తెలుగు సోదరుల మధ్య వ్యాపించిన విభేదాలు తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దీక్ష వహించాలి. అమలుజరగని మద్యనిషేధ చట్టాన్ని రద్దు చేయడం, తద్వారా వచ్చే ఆదాయాన్ని సద్వినియోగం చేసి పోచంపాడులాంటి బృహత్ తెలంగాణాప్రాజెక్టును పూర్తిచేయడం తక్షణకర్తవ్యంగా చేబట్టాలి. కాంగ్రెసు మంత్రివర్గం ఆమాత్రపు ఇంగిత జ్ఞానాన్ని ప్రదర్శించగలదా?

విశ్వవిద్యాలయ నిర్వహణలో విద్యార్థులకు ప్రాతినిధ్యం

యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ సూచనకు పలు విశ్వవిద్యాలయాలు సుముఖత

న్యూఢిల్లీ, మార్చి 23

విశ్వ విద్యాలయ నిర్వహణలో అభ్యుదయ విద్యార్థి సంఘాలకు ప్రాతినిధ్యం యివ్వాలన్న విశ్వ విద్యాలయ గ్రాంట్సు కమిషన్ సూచనకు పలు విశ్వవిద్యాలయాలు సుముఖంగా వున్నట్టు తెలియవచ్చింది.

సిండికేట్, సెనేట్, ఎకడమిక్ కౌన్సిలలో విద్యార్థి ప్రాతినిధ్యాన్ని వ్యతిరేకిస్తున్నా, విద్యార్థులసంక్షేమమూ, లైబ్రరీ, వసతి సౌకర్యాలు, ప్రమాణ మొదలైన నవాటిలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించడానికి విశ్వ విద్యాలయాలు సుముఖంగా వున్నాయి.

విశ్వవిద్యాలయాలు ఉన్నతస్థాయి నిర్వహణలో విద్యార్థులు పాల్గొనడాన్ని అంగీకరించడానికి సమయం ఇంకా రాలేదని అహమ్మదాబాద్ బర్మింఘామ్, కేరళతో సహా ఐదు విశ్వవిద్యాలయాలు అభిప్రాయపడుతున్నాయి.

వచ్చిన దేశాలలోని విద్యార్థుల పరిపక్వత దృష్టిలోట్టుకొని సామాన్య ధోరణియ విద్యార్థి తగినంతగా పరిపక్వత చెందలేదని అలహాబాద్ విశ్వవిద్యాలయం అభిప్రాయపడుతోంది.

పార్టీల ప్రభావాలకు లోనైన నేటి విద్యార్థి రాజకీయాలు, విద్యార్థి ప్రతినిధి అంటే కేవలం అతివాద ధోరణుల విద్యార్థి వర్గమేనని పేర్కొంది. ఇదే అభిప్రాయాన్ని కేరళ, గ్వాలియర్‌లోని శివాజీయూనివర్శిటీలు వ్యక్తం చేశాయి.

విద్యార్థుల సంక్షేమం, వసతి సౌకర్యాలు క్రమశిక్షణ మొదలైన విషయాల స్వభావాన్ని నిర్ణయించే సమిత్తం ఈ విశ్వవిద్యాలయాలన్నీ ఉపాధ్యాయులు విద్యార్థులతోహాడిన సంప్రతింపుల కమిటీలను ఏర్పాటు చేశాయి.

పాఠ్యాంశాలు, పరీక్షలు మొదలైన విషయాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్యయుతంగా ప్రాతినిధ్యం కల్పించడానికి హైదరాబాద్ విశ్వవిద్యాలయం అభిప్రాయపడుతోంది.

పరిపాలకులు నియామకం, పరీక్షలు మొదలైన వాటిలో విద్యార్థుల ప్రమేయాన్ని అంగీకరించడమనేది జామ్‌షెడ్‌పూర్‌లో గుజరాత్ ఆలోచిస్తోంది విశ్వవిద్యాలయం నిర్ణయించింది.

పంజాబు విశ్వవిద్యాలయంలో వసతి గృహాల పర్యవేక్షణలో విద్యార్థులకు తగినంతగా ప్రాతినిధ్యం వుంది.

విశ్వవిద్యాలయ నిర్వహణలో విద్యార్థులకు ప్రవేశం కల్పించడానికి పాట్నా, రాంచీ వ్యవహారాయ విశ్వ విద్యాలయాలు సుముఖత ప్రదర్శిస్తున్నాయి.

చైనా రక్షణవ్యయం రు 5,625 కోట్లు

భారత్‌కన్నా 5½ రెట్లు ఎక్కువ

న్యూఢిల్లీ, మార్చి 23

చైనా రక్షణ వ్యయం భారత్‌కన్నా 5½ రెట్లు ఎక్కువగా వుందని లండన్ వార్తలు తెలుపుతున్నాయి.

చైనా రక్షణకై సాలీనా రు 5,625 కోట్లు ఖర్చుచేస్తున్నది.

చైనా తన మొత్తం జాతీయ ఆదాయంలో 10 వ వంతు రక్షణపై ఖర్చుచేస్తున్నదని అమెరికా వెల్లడించిన అభిప్రాయం అనాదరంగా ఈ లెక్క తీయబడింది.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారత్ రక్షణపై రు. 1000 కోట్లు ఖర్చుచేయనున్న విషయం పాఠకులకు విదితమే.

"సాంస్కృతిక విప్లవం" తరువాత మావో ధోరణులను ఆచరణలో పెడుతున్న ఏకైకసంస్థ "పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ" మాత్రమే అని ఆ వార్త తెలియజేస్తున్నది.

చైనాలో రాజకీయ అశాంతి ప్రబలివున్న కృషికి ఆయుధాలను ఆధునీకరణ చేయడం మాత్రం క్రమంగా అభివృద్ధి చెందుతూనే వుంది.

చైనా జనాభా దాదాపు 785కోట్లువుంది. సైన్యం రైల్వే ఇంజనీర్ ట్రూప్స్‌తో సహా 2,700,000 వుంది.

"పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, 120 డివిజన్లు వుంది. ఇందులో 111 డివిజన్లు పదాతి దళాలు; 4 డివిజన్లు కవచధారులు, 3 డివిజన్లు అశ్వికదళం, 2 డివిజన్లు వైమానిక దళం వుంది.

చైనా మొత్తం 19 సైనిక మండలాలుగా విభజించబడి వుంది. సైనిక తర్కలకు సంబంధించి వీటికి స్వతంత్ర అధికారాలు వున్నాయి. తగు ఆదేశాలను నేరుగా పెకింగ్ నుండి పొందుతాయి.

చైనాకు నావికాబలం 130,000 వుంటుంది. దీనిని మూడు దళాలుగా విభజించారు.

వైమానికదళం సిబ్బంది 100,000 మంది వుంటారు.

యూరప్ పాలమార్కెట్ మాంద్యం

వాషింగ్టన్, మార్చి 21

పశ్చిమ యూరోపియన్ దేశాలలో పాల ఉత్పత్తి ఆపారంగా పెరగటంతో యీ ఏడాదిఆదికోత్పత్తి వల్లఈదేశాలు కొత్త సమస్యలను ఎదుర్కోవలసి వస్తున్నది. ఇదే సందర్భంలో అమెరికాలో పాల ఉత్పత్తి తగ్గుతున్నది.

యూరోపియన్ దేశాలలో దాలాపాలు, పాలఉత్పత్తులు 1969 లో వృద్ధావచ్చునని ప్రపంచ ఆహారసంస్థ అభిప్రాయ పడింది. యూరప్‌లోని 17 దేశాల పాల ఉత్పత్తిని పరిశీలించిన తరువాత ప్రపంచ ఆహారసంస్థ ఈ నిర్ధారణ చేసింది.

పాక్‌లో తిరిగి కల్లోలాలు

కరాచీ, మార్చి 22

కరాచీలోని అక్తర్‌కాలనీ ప్రాంతంలో ముస్లింలీగ్ అసెంబ్లీ సభ్యునికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న జనసమూహంపై నేడు నాలుగు ట్రక్కులలో గూండాలు వచ్చి కాల్పులు జరిపారని, కాల్పుల్లో ముగ్గురు మరణించారని తెలియవచ్చింది.

తనపైనసే అయూబ్ వ్యతిరేకులు దాడి చేశారని ముస్లింలీగ్ అసెంబ్లీ సభ్యుడు ఫిర్యాదు చేశాడు.

కాల్పుల్లో ఎవరూ మరణించలేదనీ నలుగురు మాత్రమే గాయపడ్డారని ఈ సందర్భంగా 36 మందిని అరెస్టు చేశామని పోలీసులు తెలుపుతున్నారు.

అమెరికా పతాక దహనం

దాదాపు 250 మంది విద్యార్థులు నేడు యిక్కడి అమెరికన్ దౌత్య కార్యాలయం ముందు ప్రదర్శనలుజరిపి, అమెరికా జెండాను దహనం గావించారు. తరువాత వారు ఊరేగింపుగా గవర్నర్ భవనానికివెళ్ళి తమ డిమాండ్లను అమలుపెట్టాలని కోరారు.

ఉత్తర ఢాకాలోని మానిక్‌గంజ్, జమాల్‌పూర్ ప్రాంతంలో మరికొన్ని హత్యలు జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. దాదాపు 300 మంది గ్రామ గ్రామానికి తిరుగుతూ అవినీతిపరులైన అధికారులను అంతమొందిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఈ దాడులన్నీ అయూబ్ అనుకూలురపై జరుగుతున్నాయనీ, వారంతా గ్రామాలు విడిచి పట్టణాలకు వస్తున్నారని బెంగాలీ పత్రిక ఒకటి తెలియజేసింది.

అతివాదులు ప్రజాకోర్టులను ఏర్పాటుచేసి అవినీతిపరులను బహిరంగంగా విచారించి జరిమానా విధించడం, లేదా ఉరి వేయటం జరుగుతున్నదని తెలియవచ్చింది.

న్యూయార్క్‌లో అంగ్విల్లా అధ్యక్షుడు

న్యూయార్క్, మార్చి 23

అంగ్విల్లా అధ్యక్షుడు రొనాల్డ్ వెబ్‌స్టర్ నేడు సెయింట్ థామస్ ద్వీపం నుండి న్యూయార్క్‌కు చేరుకున్నాడు.

బ్రిటిష్ సైన్యాలు నిర్బంధంలో వుంచుతాయనే భయంతో అంగ్విల్లాను వదలివచ్చానని ఆయన కెన్నెడీ విమానాశ్రయంలో పత్రికావారికి చెప్పాడు. తన కొరకు విమానాశ్రయంలో బ్రిటిష్ సైనికులు నిరీక్షిస్తున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా వార్తలు అందాయని ఆయన అన్నాడు.

అంగ్విల్లాకు 1.6 కిలోమీటర్ల దూరంలో ప్రైంచి ఆధిపత్యం లోవున్న సెయింట్ మార్టిన్‌కు ఒక పడవలో చేరుకున్నానని ఆయన చెప్పాడు.

అమెరికాలో మూడు నాలుగు రోజులు వుంటానని, బ్రిటిష్ ముందు అంగ్విల్లా సమస్యను ప్రస్తావించగల్గుతానా అనేవిషయం అనుమానాస్పదంగా వున్నదని ఆయన అన్నాడు.

అంగ్విల్లాకు ఐ.రా.స. పరిశీలక బృందం

బ్రిటన్ వ్యతిరేకత

లండన్, మార్చి 22

అంగ్విల్లాకు ఐ. రా. స. వాస్తవాల పరిశీలన బృందాన్ని పంపటాన్ని వ్యతిరేకించడం జరుగుతుందని నిన్న బ్రిటన్ ప్రభుత్వం ప్రకటించింది.

అంగ్విల్లాకు పరిశీలనబృందంపంపాలనే ఐక్యరాజ్యసమితి వలసల నిర్మూలన కమిటీ నిర్ణయాన్ని బ్రిటన్ వ్యతిరేకిస్తుందని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలియ చేశారు. కమిటీ సమావేశాన్ని బ్రిటన్ బహిష్కరించిందని ఆ ప్రతినిధి తెలియ చేశారు.

ఐక్య అరబ్-చైనా సంబంధాలు

న్యూఢిల్లీ, మార్చి 23

ఐక్య అరబ్ రిపబ్లిక్, చైనాలమధ్య సంబంధాలు బెడిసిపోయాయని "లండన్ టైమ్స్" ప్రచురించింది.

సోవియట్‌లో తలదాచుకోదలచిన ఒక చైనా అధికారిని స్వాధీనపరచేందుకు ఐక్య అరబ్ రిపబ్లిక్ నిరాకరించినప్పటినుండి ఉభయ దేశాల మధ్య సంబంధాలు యింకా క్షీణించి పోతున్నాయని ఆ పత్రిక పేర్కొన్నది.

నవంబరులో జరిగిన విద్యార్థి తిరుగుబాటుకు కైరోలోని చైనా కార్యాలయం మద్దతు నిచ్చిందని ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఆరోపించింది.

నిరుద్యోగవ్యతిరేకప్రదర్శనలకు యావద్భారత్‌లో సన్నాహాలు

యువజన, విద్యార్థి జాతీయ సదస్సు నిర్ణయం ప్రకారం

హైదరాబాద్, మార్చి 23

నిరుద్యోగానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపడానికి యువజన, విద్యార్థుల జాతీయ సదస్సు నిర్ణయించిన ప్రకారం యావద్భారత దేశంలో చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి.

తిరువనంతపురం, ఫుణెదాను, హైదరాబాద్, నాగపూర్‌నుంచి, అస్సాం, మణిపూర్, త్రిపుర, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, బీహార్, యు.పి.నుంచి, అహమ్మదాబాద్, బొంబాయి, రాజస్థాన్‌నుంచి, పంజాబ్‌నుంచి ఢిల్లీకి నాలుగు ప్రదర్శనలు జరుగుతాయి.

ఈ ప్రదర్శనలన్నీ ఏప్రిల్ 13 న ఢిల్లీకి చేరుకోగానే, ఢిల్లీ యువజన సమాఖ్యకు చెందిన వెయ్యిమంది యువజన సభ్యులు నిరాహారదీక్ష సల్పుతారు. 15 వ తేదీన ఢిల్లీలో పెద్ద ఎత్తున ప్రదర్శన జరుగుతుంది. ఢిల్లీలో నిరాహారదీక్ష జరుగుతున్న రోజులలో భారత దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ కార్యాలయాలవద్ద నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతాయి.

నాలుగు అంశాలుగల కోర్కెల పత్రంలో ఈ క్రింది అంశాలున్నాయి:

(1) నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యం కల్పించాలి. (2) ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలో పేరు నమోదు చేయించుకున్నవారందరికి నిరుద్యోగభృతి ఇవ్వాలి. (3) నాలుగవ ప్రణాళికలో ఉపాధి సౌకర్యాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ క్రింది డిమాండ్లు వున్నాయి:

(1) పిఠాపురంలో 6 వ ఉన్నత్పాఠశాల స్థాపించాలి. (2) సమగ్ర పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరితంగా జరగాలి, (3) కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ.

ఇతర డిమాండ్లు: విదేశీ వాణిజ్యం, బ్యాంకులు జాతీయం చేయాలి. ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దుచేయాలి.

కేరళ గవర్నర్: రాష్ట్రప్రభుత్వ వ్యతిరేక చర్యలు

శ్రీ ఎ. కె. గోపాలన్ విమర్శ

మద్రాసు, మార్చి 23

కేరళ గవర్నర్ శ్రీ విశ్వనాథన్ రాష్ట్ర ఐక్యసంఘటన మంత్రివర్గానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, ఐక్యసంఘటన ఎట్ల ఈయన తన ధోరణి మార్చుకోకపోతే ఆయనను కేరళ నుంచి బదిలీచేయాలన్న ఆందోళన ప్రారంభింపబడుతుందని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో శ్రీ ధర్మవీరపై జరుగుతున్న ఆందోళనను శ్రీ విశ్వనాథన్ దృష్టిలో వుంచుకొని ఐక్యసంఘటనకు హాని కలిగించేలా ప్రవర్తించరని భావిస్తానన్నారు.

శ్రీ గోపాలన్ విమానాశ్రయంలో పత్రికా విలేకర్లతో పైవిధంగా పేర్కొన్నారు.

శ్రీ గోపాలన్ సత్రీసమేతంగా నిన్న ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చి తరువాత తిరువనంతపురం వెళ్ళారు.

ప్రస్తుతం గవర్నర్ల నువాత్త్రివతినియమిస్తున్నారని. ఈ పద్ధతిలో కాకుండా ప్రజలే గవర్నర్లు ఎన్నుకోవాలన్నారు. ఇలా జరగనంతవరకూ గవర్నర్ విచక్షణపాతిగా వుండలేదన్నారు.

మధ్యప్రదేశ్ సమస్య మదహరిస్తూ ముఖ్యమంత్రి సంహా ఇచ్చినట్టుగా గవర్నర్ శాసనసభను ఎందుకు రద్దుచేయలేదు. తనకు అర్థం కావడం లేదన్నాడు.

దీన్యూఢిల్లీ ప్రధాని శ్రీ మూర్తీ దేశాయ్‌పై తీవ్రమైన ఆరోపణలు వుండగా, శ్రీ చంద్రశేఖర్‌పై కాంగ్రెస్ అధిష్ఠానవర్గం క్రమశిక్షణా చర్య గురించి ఎందుకు చర్చించాలన్నారు.

తమ దోరణులను మార్చుకొనడానికి బదులు తమ విధానాలను సమర్థించేవారిని ఆణచడానికిప్రయత్నిస్తున్నారని శ్రీగోపాలన్ ఆరోపించారు.

రాజస్థాన్‌లో పోలీసు కాల్పులు

స్థలాల వేలం సందర్భంగా

జైపూర్, మార్చి 23

రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలో హనుమాన్‌గర్‌వద్ద రాళ్లుపువ్వుతున్నారనే కారణంతో ఒక గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు నేడిక్కడ కాల్పులు జరిపారు.

మండి ప్రాంతంలోని భూమిని వేలం వేయడానికి యీ గుంపు ఒప్పుకొనక భూమిని తమకే కేటాయించాలని గల్లంతు చేశారు. అప్పుడు పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. కాని అప్పటికీ పరిస్థితి అదుపులోనికి రాకపోవడంతో కాల్పులు జరపవలసి వచ్చినది. కాల్పులలో ఏ ఒక్కరూ గాయపడలేదని పోలీసులు చెప్పారు.

దుకాణాలకు ప్లాటులను వేలం వేస్తున్న సబ్‌డివిజినల్ మేజిస్ట్రేటుకు లేడీసన్ పోలీసు సూపరింటెండెంట్ స్వల్పగాయాలు తగిలాయి అని పోలీసు యిన్‌స్పెక్టర్ జనరల్ సుల్తాన్‌సింగ్ చెప్పారు.

ఆ ప్రాంతంలో కొందరిని అరెస్టు చేశారు. కొన్ని పోలీసు బలగాలు హుటాహుటిని అక్కడకువెళ్ళి పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి అని ఆయన చెప్పాడు.

ప్రధానితో శ్రీ మిశ్రా చర్చలు

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నాయకత్వ సమస్య

న్యూఢిల్లీ, మార్చి 23

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా నేటి ఉదయం ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు.

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకత్వాన్నిగురించి వీరుభయులు చర్చించినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వాన్నుండి పరమేశ్వరుడుకు శ్రీ మిశ్రా నిష్క్రమించుమన్న విషయం పాఠకులకు తెలిసిందే.

శాసనసభ కాంగ్రెస్‌పార్టీ ఉపనాయకుడు శ్రీ శ్యామచరణ్ శుక్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను కలుసుకున్నారు. పార్టీ నాయకత్వంలోనే శ్రీ శుక్లా ప్రయత్నిస్తున్నారు.

అంతకుముందు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు, పార్లమెంటుసభ్యులు శ్రీయుతులు శుక్లా, శర్మలతో కలసి చర్చలు జరిపారు. కేంద్ర దేశీయాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా, శ్రీ మిశ్రాను తదుపరున్నారు రాజా నరేష్‌చంద్రసింగ్ నేడు యిక్కడికి వస్తారని అనుకుంటున్నారు.

జూన్ 5 న మాస్కోలో ప్రపంచకమ్యూనిస్టుమహాసభ

సన్నాహక సమావేశం ఏకగ్రీవ తీర్మానం

మాస్కో, మార్చి 22

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్యకార్యాచరణను రూపొందించేందుకు ప్రపంచకమ్యూనిస్టుపార్టీల, వర్కర్లపార్టీల, మహాసభ వచ్చే జూన్ 5 వ తేదీన మాస్కోలో సమావేశం కావాలని 67 దేశాల కమ్యూనిస్టుపార్టీలు నేడు ఏకగ్రీవంగా తీర్మానించాయి.

ఈ సమావేశంలో కమ్యూనిస్టు ఉద్యమం ఆంతర్గత సంబంధాల గురించి కూడా తీర్మానాలు రూపొందించబడుతాయి.

జూన్‌లో జరిగే మహాసభకు 70 పార్టీలు హాజరు అవుతాయని భావించబడుతోంది.

ఈ మహాసభకు చైనా అధికారయుతంగా ఆహ్వానించబడుతోంది మహాసభ ముసాయిదా పత్రాలు చైనాకు అందిచేయబడుతాయి. అయితే యీ పత్రాలలో చైనా ప్రస్తావన లేదనీ, చైనాకు సంబంధించిన సమస్యలు సన్నాహక సమావేశం దర్పల్లో రాలేదని అధికార కమ్యూనిస్టు వర్గాల ద్వారా తెలియవచ్చింది. సన్నాహక సమావేశం మార్చి 10 న ప్రారంభమై నేడుముగిసింది. ప్రపంచ మహాసభకు సంబంధించి ప్రధాన ముసాయిదా పత్రాన్ని సన్నాహక సమావేశం ఆమోదించింది.

ఈ ముసాయిదా పత్రాలు చైనాతో సహా అన్ని దేశాల కమ్యూనిస్టుపార్టీలకు అందజేయబడుతాయి. రహస్యంగా పనిచేస్తున్న కమ్యూనిస్టుపార్టీలకుకూడా వీనినిపంపుతారు.

ఆ తరువాత అన్ని పార్టీల కేంద్ర కమిటీల ప్లీనరీ సమావేశాలలో ఈ ముసాయిదాలను పరిశీలించి ఆమోదించడం, లేదా కొన్ని సవరణలతో ఆమోదించడం జరుగుతుంది.

సన్నాహక సమావేశం తిరిగి తుదిసారిగా వచ్చే మే 23 న ప్రారంభమౌతుంది. అందులో ముసాయిదాపై వచ్చిన సవరణలను పరిశీలించి మహాసభకు సిద్ధపరుస్తారు.

మే 23 న జరిగే సన్నాహక సమావేశంలో శాంతి సాధనకు పోరాటం, వియత్నాం ప్రజల పట్ల సంఘీభావం ప్రకటించాలిగా ప్రపంచ ప్రజలను కోరుతూ ఒక తీర్మానం చేయబడుతుంది.

వచ్చే సంవత్సరం లెనిన్ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవలసిందిగా పిలుపు ఇవ్వబడుతుంది

నేడు ఆమోదింపబడిన తాత్కాలిక ముసాయిదాలో రెండు ప్రముఖమైన అంశాలపై తీర్మానాలు చేయబడ్డాయి.

ఒకటి వివిధ ప్రాంతాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు చేపట్టాలని, అందులో ప్రధానంగా వియత్నాం, పశ్చిమాసియా, యూరప్‌లు పేర్కొనబడ్డాయి. నిరాయుధీకరణ సమస్య ప్రస్తావింపబడింది.

రెండవ ప్రధాన అంశం కమ్యూనిస్టు పార్టీల అంతర్గత సంబంధాలను విపులీకరించింది. ఇందులో చెకోస్లావేకియా, చైనా పార్టీల ప్రస్తావన లేదు. ఈ సంబంధాలను కమ్యూనిస్టుపార్టీ సంబంధించి రెండు ప్రధాన బాధ్యతలు అనగా ఒకటి తన దేశం, రెండవది అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ప్రాతిపదికపై రూపొందింపబడ్డాయి.

ఫ్రెంచి ప్రతినిధి సంతృప్తి

కమ్యూనిస్టుపార్టీల అంతర్గత సంబంధాల విషయమై సన్నాహక సమావేశం రూపొందించిన ముసాయిదా చాలా సంతృప్తికరంగా వున్నదని ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకులు జార్జి మర్చెయిస్ వ్యాఖ్యానించారు.

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ ప్రకటించిన రూపంలోనే కమ్యూనిస్టుపార్టీల అంతర్గత సంబంధాలు రూపొందింపబడ్డాయనీ, సన్నాహక సమావేశం విజయవంతమైందనీ జూన్‌లో జరిగే ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చే పరిణామాలకు మార్గాన్ని సుగమం చేస్తుందని ఆయన అన్నాడు.

కమ్యూనిస్టు ఉద్యమానికిగాని, కమ్యూనిస్టు ఉద్యమంనుండి ఏ పార్టీనైనా వెలివేయటకుగాని కేంద్ర నాయకత్వాన్ని సృష్టి చేయ్రేమ్ లేదని ఆయన చెప్పారు.

భూసారరక్షణకు మైసూరు ప్రభుత్వ సమగ్ర పథకం

బెంగుళూరు, మార్చి 22

మైసూరు రాష్ట్రంలో భూసార పరిక్షణ, భూసార పరిరక్షణకు రు. 280 కోట్లుఖర్చుతో 15 సం॥ పథకాన్ని తయారు చేసినట్లు రాష్ట్ర శాసన సభలో వ్యవసాయ మంత్రి శ్రీ ఆర్. రామయ్య చెప్పారు. విధులు చేపట్టిన తరువాత ఈ పథకం చేబట్టడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం భూసార పరిక్షణ పథకం క్రింద 2,84,000 లక్షల ఎకరాలను పరీక్ష చేయుట జరిగింది. వచ్చే సం॥ము 95 లక్షల రూపాయలతో 3 లక్షల ఎకరాలను పరీక్షచేయాలన్నారు.

లోతుసీటిగా చేసలను పట్టే నిమిత్తం రు. 3 కోట్ల ఖర్చుతో ఒక అభివృద్ధి పథకాన్ని ప్రభుత్వం వచ్చే సం॥ లో చేబట్టుతున్నట్లు సత్య శాఖామంత్రి శ్రీ హెచ్. సిలింగారెడ్డి తెలియజేశారు.

కొత్తప్రదేశంనుంచి తణుకుకు రాష్ట్ర కోరు రవాణాకంత్రాక్టు కొత్తగా ఒక బస్సు ప్రవేశపెట్టింది.

అజ్ఞాతనాగా నాయకుల విచారణ ప్రారంభం

కొహిమా, మార్చి 23

అజ్ఞాత నాగా నాయకులు జనరల్ మాహూ అంగామి, లెఫ్టినెంట్ కలనల్ ఎల్. అంగామీలతోసహా 170 మంది అజ్ఞాత నాగాల విచారణ జఖామా సైనిక కేంద్రకార్యాలయంలోను, ఢిల్లీలోను జరుగుతున్నట్లు విశ్వసనీయంగా నేడిక్కడ తెలియవచ్చింది.

వారినుండి పట్టుబడిన చైనా నిర్మిత ఆయుధాలు, మందుగుండు సామగ్రిలో అత్యధికభాగం పరిశీలన్ధం జఖామాకు తీసుకొని రాబడింది.

తెలంగాణా మంత్రులు రాజీనామా ఇవ్వాలట

చేనేతవారోత్సవంలో ప్రత్యేక తెలంగాణా విద్యార్థుల డిమాండ్

హైదరాబాదు, మార్చి 23

నేటి ఉదయం ఇక్కడ కేంద్ర సహకార మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి 15 వ అఖిలభారత చేనేతవారాన్ని ప్రారంభిస్తూండగా, తెలంగాణా మంత్రులు రాజీనామా యివ్వాలనీ, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటుచెయ్యాలని కోరుతూ కొందరు విద్యార్థులు నినాదాలు యిచ్చారు.

మనం అందరం కలిసి దేశాన్ని పటిష్టవంతం చెయ్యాలనీ, సౌభాగ్యవంతం చెయ్యాలనీ, మనలోమనం పోరాడుకుంటే, మరింతగా వాదులకు గురౌతామని, నూతిలో కప్పలాగా ప్రవర్తించరాదని గురుపాదస్వామి హెచ్చరించారు.

రాష్ట్రశాసనమండలి రద్దుకు చట్టం

ప. బెంగాల్ ప్రభుత్వ అభ్యర్థన

కలకత్తా, మార్చి 22

రాష్ట్రశాసనమండలి రద్దుకు సాధ్యమైతే పార్లమెంటు యీ సమావేశంలోనే అవసరమైన చట్టాన్ని ప్రవేశపెట్టి వలసిందిగా హోం మంత్రి ధావన్‌ను, యితర కేంద్ర నాయకులను కలుసుకుని విజ్ఞప్తి చేయడానికి త్వరలో ఢిల్లీ వెళ్ళాలని తాను ప్రతిపాదించినట్లు పశ్చిమ బెంగాల్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ జతీన్ చక్రవర్తి నేడిక్కడ పత్రికావారికి చెప్పారు.

శాసన మండలిని రద్దు చెయ్యవలసిందిగా కోరుతూ కేంద్ర హోమ్ మంత్రి ధావన్‌కు, లోక్‌సభ స్పీకర్‌కు, రాజ్యసభ అధ్యక్షునికి పిన్న రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని వచ్చే వారంలో రాష్ట్ర ప్రభుత్వం పంపుతున్నట్లు చక్ర

పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం

హోంమంత్రి ఎం. ఆర్. ఖాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 22

పాకిస్తాన్‌లో వెంటనే శాంతియుత పరిస్థితులు పునరుద్ధరింపబడకపోతే ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం కావడంతో పాటు రాజ్యాంగ, రాజకీయ సమస్యలు మరుగున పడతాయనీ, చట్ట వ్యతిరేక శక్తులు తమ కార్యకలాపాలను వెన్వెంటనే కట్టిపెట్టాలని పాకిస్తాన్ హోంమంత్రి శ్రీ ఎ. ఆర్. ఖాన్ విలేకరులతో మాట్లాడుతూ నేడిక్కడ హెచ్చరించారు.

పాకిస్తాన్ దినోత్సవం దేశమంతటా నేడు జరుగనున్నదనగా హోం మంత్రి నిన్న యీ హెచ్చరిక చేశారు

డాక్టర్ ఎన్. ఎమ్. హుడా రేపు తూర్పు పాకిస్తాన్ గవర్నరుగా ఢాకాలో పదవీ స్వీకారం చెయ్యనున్నారు.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్లలో యిటీవల వ్యాపించిన అశాంతి పరిస్థితులను త్వరలోనే అదుపులోకి తేగలమన్న ఆశాభావాన్ని ఖాన్ వ్యక్తంచేశారు.

ఇన్డిపెండెంట్ పార్టీ నాయకుడు ఎయిర్‌మార్షల్ అస్గర్ ఖాన్, పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు భుట్టోలపట్ల నేను సమావేశం జరిగించినీ, రాజకీయ పరిస్థితిని గురించి వారు తర్పులు జరిపారనీ, వాకీ రేడియో చెప్పింది.

రాజ్యాంగ, సామాజిక, ఆర్థిక సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనేందుకు గాను తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ ప్రజా ప్రతినిధుల సదస్సు జరగాలని జాతీయ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భషానీ విలేకరులకు చెప్పారు.

కరాచీలో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

విద్యార్థి ప్రదర్శకులు అమెరికా కాన్సుల్ జనరల్ కార్యాలయం ముందుగల అమెరికా పతాకాన్ని చించివేసి, అమెరికా నశించాలి, మీ దేశానికి తిరిగి పొండి అంటూ నినాదిస్తారు.

అంతలోనే అక్కడకు వచ్చిన సాయుధ పోలీసు దళాలు విద్యార్థులను చెదరగొట్టాయి. ఎవరికీ గాయాలు తగలలేదని తెలుస్తోంది

తూర్పు పాకిస్తాన్లో యీరోజుల్లో యింత వరకు 140 మందికి పైగా మృతి చెందారని అంచనా వెయ్యబడింది.

పాక్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఏటా మార్చి 23న మామూలుగా జరిగే మిలిటరీ పెరేడ్‌ను రాజకీయ అస్థిరపరిస్థితి దృష్ట్యా ఈ ఏడు వాయిదా వేశారు. జాతీయ దినోత్సవం ఆదివారం నాడు వచ్చినందున సోమవారం నెలవు ప్రకటించబడింది.

కొండా లక్ష్మణ్ చర్యకు విస్మయం

కె. సూర్యనారాయణ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22

తెలంగాణాకు ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి విధానాన్ని అవసరాన్ని గురించి తర్కించడానికి ఢిల్లీకి వచ్చిన ఆంధ్ర సమాచార శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తర్కపట్ల కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. సూర్యనారాయణ నేడొక ప్రకటనలో ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

రాష్ట్ర మంత్రివర్గమూ, ముఖ్యమంత్రి ఎదుట శ్రీ లక్ష్మణ్ తన ప్రతిపాదనను వాదించి వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నించవలసి వుందని. అటువంటి సిద్ధాంత పరిస్థితి నడవడానికి కొంత సహాయపడేదనీ ఆయన అన్నారు.

రు.20 వేల నగదు బహుమతి

మూడు పంటల్లో ఉత్తమ కృషి చేసిన ప॥ గో॥ జిల్లా పంచాయతీ సమితికి

విజయవాడ, మార్చి 22

వచ్చే సంవత్సరం మూడుపంటలను పండించడంలో బాగా కృషి చేసిన పశ్చిమ గోదావరి జిల్లాలోని పంచాయతీ సమితికి రు. 20,000 నగదు బహుమానాన్ని యిస్తారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో వచ్చే సంవత్సరంలో కూడా మూడు పంటల పథకాన్ని కొనసాగిస్తారు. రెండవపంట పండించేవారు దాన్ని పంటను పండించేందుకు ప్రాధాన్యతను యివ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియ చేశారు.

పోటీలో పాల్గొనే వ్యవసాయదారులు అప్లికేషన్లను ఆయా ప్రాంతాల బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారులకు సంపవచ్చును

అటార్నీ - జనరల్ సలహా కోరలేదట!

శ్రీ నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22

హైకోర్టు తీర్పు దృష్ట్యా మధ్య ప్రదేశ్‌లో శ్రీ డి. పి. మిశ్రా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయమై అటార్నీ - జనరల్ సలహాను తాను కోరలేదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప అన్నారు.

మధ్యప్రదేశ్ గవర్నరు మాత్రమే అటార్నీ - జనరల్ సలహాను కోరారని ఆయన అన్నారు.

టీచర్ల ధర్నా

(2వ పేజి తరువాయి)

ధ్యాయులు ధర్నాలో పాల్గొన్నారు.

జిల్లా ఎన్. జి. వో. సంఘ కార్యదర్శి శ్రీ వి. వసంతరావు ధర్నాను ప్రారంభించారు.

సభకు జిల్లా టీచర్ల గిల్డు అధ్యక్షులు శ్రీ డి. కామేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ధర్నా కార్యక్రమానికి ముందు కేసరపల్లి అంజయ్య స్మారకం నుండి కలెక్టరు కార్యాలయానికి ఉపాధ్యాయులు ఊరేగింపుగా వెళ్లారు. కలెక్టరు పెరసనల్ అసిస్టెంటుకి మెమొరాండం అందజేశారు.

సాయంత్రం 5 గంటలకు ధర్నాముగింపు సందర్భంలో జిల్లా ప్రాథమికోపాధ్యాయ పెడరేషన్ నాయకులు శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ జరిగింది.

సభలో 4 వేల తరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ షేక్ హుసేన్ ఎలెక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫోరమ్ తరపున శ్రీ వి. వి. అవతారం, ప్రేస్ యూనియన్ నాయకులు శ్రీ మారెళ్ళ నరసింహారావు, పట్టణ టీచర్స్‌గిల్డ్ కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణ, శ్రీ మిహిర్‌గారలు ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడారు.

ఉపాధ్యాయుల కోర్కెలను తీర్చాలని కోరుతూ సభలో తీర్మానించారు. (వి. వి.)

బి. కె. డి. కార్యవర్గ సమావేశం ప్రారంభం

న్యూ ఢిల్లీ మార్చి 22

వివిధ రాష్ట్రాల రాజకీయ పరిస్థితులపై చర్చించేందుకు భారతీయ క్రాంతిదళ్ జాతీయ కార్యవర్గం నేడిక్కడ సమావేశమయింది.

కార్యవర్గం ఈరోజు నిర్మాణ సమస్యలపై చర్చించిందని కార్యవర్గ ప్రతినిధి తెలియజేశారు. బి. కె. డి. యింకా భావసామ్యతగల పార్టీలతో ప్రస్తుతం జరుగుతున్న చర్చలను సమీక్షించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

కాస్మాస్ - 273

సోవియట్‌చే ప్రయోగం

మాస్కో, మార్చి 22

చోటుకు లేని అంతరిక్ష నౌక కాస్మాస్ 273 ను తన అంతరిక్ష పరిశోధన కార్యక్రమంలో భాగంగా సోవియట్ యూనియన్ నేడు అంతరిక్షంలోకి పంపింది

344 - 198 కిలో మీటర్ల కక్ష్యలో కాస్మాస్ 273 పరిభ్రమిస్తుంది.

కేరళలో

149 మంది నక్సల్‌బరీ వాదులపై ఛార్జిషీట్ దాఖలు

చైనా సమానా విప్లవానికి ప్రయత్నించారని ఆరోపణ

కాలికట్, మార్చి 22

గత నవంబరు మాసంలో "పూల్బరి" తెలిచేరిలపై నక్సల్‌బరీ వాదుల దాడుల సందర్భంగా 149 మందిపై విన్నయిక్కడ జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో పోలీసులు ఛార్జిషీటు దాఖలు చేశారు.

చైనా పద్ధతిలో విప్లవాన్ని తీసుకరావడానికి, హింసాత్మక పద్ధతులద్వారా రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి ఆ దాడులు ఉద్దేశింపబడినాయని ఆరోపిస్తూ ఛార్జిషీటులో తెలిపారు.

149 మందిలో శ్రీ అబ్బిగల్ నారాయణ్, శ్రీమతి సుందరిని నారాయణ్, కుమారి అజిత, శ్రీయుతులు కె. ఏ. నారాయణ్, ఎ. వర్గీస్, కందలోత్‌కడుణన్ ఉన్నారు. 149 మందిలో రిమాండ్‌లో ఉన్నవారు 103 గురు. బెయిల్‌పై విడుదలైనవారు 12 మంది, పరారీలో ఉన్నవారు 33 మంది ఉన్నారు. ఒకరు మృతిచెందారు.

మావో సాహిత్యంతోసహా అనేక పత్రాలను, పింటింగ్ ప్రెస్సులనుంచి స్వాధీనం చేసుకున్న పత్రాలను, చైనా రాయబార కార్యాలయంతో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల వివరాలను కోర్టుకు దాఖలు చేశారు.

చైనా, పాకిస్తాన్‌లను బలపరచడం తన అభిమతమని కుమారి అజిత ప్రకటించినట్లు ఆ చార్జిషీటులో తెలిపారు.

కేసు విచారణను ఏప్రిల్ రెండవ తేదీకి మేజిస్ట్రేటు వాయిదా వేశారు.

కైరో విమాన ప్రమాదం

మృతుల సంఖ్య 101కి పెరుగుదల

కైరో, మార్చి 22

గత బుధవారం కైరో విమానాశ్రయంలో సంభవించిన విమాన ప్రమాదంలో మరణించినవారి సంఖ్య నేటికి 101 కి పెరిగింది

ప్రమాదంలో గాయపడ్డ ప్రయాణీకులు 43 కి గ్రేగా ఆసుపత్రిలో మరణించారు.

మరో రెండు శవాలు విమాన శిథిలాలలో లభ్యమైనాయి.

ఈ విమాన ప్రమాదంలో 92 మంది ప్రయాణీకులు మరణించారని తొలుత ప్రకటించారు.

నాయకత్వ స్థానం నుండి శ్రీ డి. పి. మిశ్రా విరమణ

మధ్యప్రదేశ్ లో తాజా పరిణామం

న్యూఢిల్లీ, మార్చి 22

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకత్వ స్థానం నుండి వైదొలగాలని శ్రీ డి. పి. మిశ్రా నేటి రాత్రి నిశ్చయించుకున్నారు.

1963 ఉపఎన్నికలో శ్రీ మిశ్రా అవినీతి పద్ధతులను అవలంబించినందున ఆయనకాసన సభ సభ్యత్వానికి అనర్హులని హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు దృష్ట్యా శ్రీ మిశ్రా ముఖ్యమంత్రి కాదాని అటార్నీ జనరల్ అభిప్రాయపడినట్లు యితే వారసుని నామినేట్ చేయడానికి పార్లమెంటరీ బోర్డు అనుమతిస్తుందన్న వార్తలను విన్నవెంటనే మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా ఉప నాయకుడు శ్రీ ఎస్. పి. శుక్లా నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్లారు.

నాయకుడు వైదొలగితే, ఉపనాయకుణ్ణి నాయకుడుగా చేయవలసిన సాంప్రదాయాన్ని నెలకొల్పాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి నచ్చజెప్పడానికి శ్రీ శుక్లా వెళ్ళారని ఆయన అనుయాయులు చెప్పారు.

అలాగాని పక్షంలో నాయకుని ఎన్నుకునే స్వేచ్ఛను పార్టీ సభ్యులకు ఇవ్వాలని ప్రతిపాదిస్తారని. ఎట్టి పరిస్థితులలోను నాయకునికి తన వారసుని నామినేట్ చేసేందుకు స్వేచ్ఛ ఇవ్వరాదని వారు చెప్పారు.

గవర్నర్ ఢిల్లీ పయనం

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి నేడు భోపాల్ నుండి ఢిల్లీ వెళ్లారు.

ఆయన ఢిల్లీలో రాష్ట్రపతిని, కేంద్ర నాయకులను, కలుసుకొని రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని వివరిస్తారు.

కష్టమ్స్ సవరణ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 22

పెండింగ్ తదితర విషయాలు కలుపుకొని కస్టమ్స్ సవరణ బిల్లుపై నేడు లోక్‌సభ ఆమోదించింది.

ప్రభుత్వరంగ పరిశ్రమలకు బోనస్‌చట్టంవర్తింపు

పరిశీలనకు కార్మికమంత్రి అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 22

బోనస్ చెల్లింపు చట్టాన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలకు కూడ వర్తింపచెయ్యాలన్న ప్రతిపక్షసభ్యుల సూచనను పరిశీలించడానికి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె. ఎల్. హతీ నేడు లోక్ సభలో తన అంగీకారాన్ని తెలిపారు.

బోనస్ కమిషన్ సూచనల అమలును పర్యవేక్షించేందుకుగాను ఒక కమిషన్‌ను నియమించాలన్న ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ సూచనను మంత్రి తిరస్కరించారు.

ఇతర సమస్యలతోబాటు యీ సూచన కూడా నేషనల్ లేబర్ కమిషన్ పర్యవేక్షణలో ఉన్నందున వేరే కమిషన్ వెయ్యవలసిన అవసరం లేదని మంత్రి చెప్పారు.

అటు సిమ్లా బోనస్‌బిల్లు సభచే ఆమోదింపబడింది.

అటు యజమానులకుగాని, ఇటు ఉద్యోగులకుగాని యీ బిల్లు సంతృప్తికరంగా లేదన్న శ్రీ డి. ఎన్. పట్టాభి (స్వతంత్ర) వివరాన్ని త్రోసివుచ్చి, యీ బిల్లువల్ల కార్మికులకు చేటున్నదనీ, పారిశ్రామికవేత్తలు యీ బిల్లును హృదయ పూర్వకంగా ఆమోదించి యుండవలసిందనీ, అలా చేసినట్లయితే పరిశ్రమల్లో పారిశ్రామికశాంతి నెలకొనేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందనీ మంత్రి చెప్పారు.

దర్శ సందర్భంగా రక్షణ పరిశ్రమలు, రైల్వే వర్క్‌షాపులు, ప్రభుత్వ రంగ పరిశ్రమలకు కూడ బోనస్‌చట్టం వర్తింపచెయ్యబడాలనికమ్యూనిస్టుసభ్యులు శ్రీఎస్. ఎం. బెనర్జీ డిమాండ్ చేశారు

కొన్ని కొన్ని పారిశ్రామిక సంస్థలు కనీస సంవత్సరాలు బోనస్సును కూడ చెల్లించకపోవడాన్ని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ కె. యం. అబ్రహాం విమర్శించారు.

నక్సల్‌బరీ ఖైదీల విడుదలకు నిర్ణయం

ప॥ బెంగాల్ ప్రభుత్వంచే

కలకత్తా, మార్చి 22

వచ్చిన బెంగాల్‌లోని అన్ని రకాల ఖైదీలను వారు శిక్షకుగురిఅయినప్పటికీ, లేదా 67 నక్సల్‌బరీ ఘటనలలో కోర్టులలో కేసులు నడుస్తున్నప్పటికీ వారందరినీ విడుదల చేయడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు వచ్చిన బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు నేడిక్కడ చెప్పారు.

అలా విడుదల చేయబడు దీర్ఘకాలం బడిన ఖైదీలలో నక్సల్‌బరీ ఉద్యమ అగ్రనాయకుడు శ్రీ కానూ సన్యాల్‌కూడా వున్నారు. ఎంతమంది విడుదల చేయబడతారనే సంఖ్య యింతవరకు తేలలేదు.

బెంగాల్ ప్రభుత్వ కార్మిక విధానాలు

కలకత్తా, మార్చి 23

ఈ నెల 25 వ తేదీన జరిగనున్న సమావేశంలో బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వం తన కార్మిక విధానాలను రూపొందిస్తుందని రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ సుధీన్ కుమార్ నిన్న ఇక్కడ పేర్కొన్నాడు.

ఐక్యసంఘటన ప్రభుత్వం మూడు గంటలపాటు సమావేశమై అనంతరం శ్రీ సుధీన్‌కుమార్ వర్తకాధికారులతో మాట్లాడుతూ పై విధంగా పేర్కొన్నారు.

అంగీకృత విధానాలనుంచి ఐక్యసంఘటన దూరమవుతున్నదని ఐక్యసంఘటనలో భాగస్వామ్యంగావున్న సోషలిస్టు, యూనిటీ సెంటర్ చేసిన ఆరోపణదృష్ట్యా కార్మిక విధానం రూపొందించిన అనంతరం ఈ విధానంపై ఐక్యసంఘటన సమావేశంలో చర్చ జరుపుతుందన్నారు.

లోక్‌సభలో పబ్లిక్ వర్క్స్ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 23

పబ్లిక్ వర్క్స్ సవరణ బిల్లును లోక్‌సభ నిన్న ఆమోదించింది. ఈ బిల్లు రెండు సంవత్సరాలు అమలులో వుంటుంది.

ఈ బిల్లును ఎక్కువమంది సభ్యులు బలపర్చారు.

ఈ చట్టం జమ్మూ, కాశ్మీర్ తప్ప మిగతా కాకుండా యితర రాష్ట్రాలకుకూడా వర్తించబడుతుందని న్యాయశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ యూనస్ సలీమ్ పేర్కొన్నారు.

దుర్గాపూర్ ప్రాజెక్టు డైరెక్టర్లబోర్డు పునర్వ్యవస్థీకరణ

కలకత్తా, మార్చి 23

ప్రభుత్వ రంగంలో ఉన్న దుర్గాపూర్ ప్రాజెక్టులను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం డైరెక్టర్ బోర్డును పునర్వ్యవస్థీకరణ చేసింది. 1967-68లో దుర్గాపూర్ ప్రాజెక్టుకు రు. 257.60 లక్షల నష్టం వచ్చింది.

పునర్వ్యవస్థీకరణ చేసిన బోర్డులో 15 మంది సభ్యులున్నారని శ్రీ డి. ఎస్. మజుందార్ బోర్డు చైర్మన్ అని రాష్ట్ర పారిశ్రామిక మంత్రి శ్రీ సుశీల్‌దాస్ విలేకర్లకు తెలియజేశారు.

పాక్ ప్రజలకు అయూబ్ సందేశం

జాతీయదిన సందర్భంగా

కరాచీ, మార్చి 22

జాతి ఐక్యతను కాపాడాలని నేడు అధ్యక్షుడు అయూబ్ పాక్ జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రజలను కోరారు.

ఐక్యత, సమ్మతం, క్రమశిక్షణ జాతీయ లక్ష్యమనీ మన సమ్మతం గమ్యం దుందగుల ఉన్నతతను సహకారంగా పరిణమించాయని ఆయన అన్నారు.

ప్రజలు తీవ్ర అల్లకల్లోలాల మధ్య జీవనం గడుపుతున్నారు. ఆర్థిక జీవనమంతా సంక్షోభిస్తోందని అని ఆయన అన్నారు.

రేపు ముస్లింలీగ్ 29 వ వార్షికోత్సవం, 29 సంవత్సరాల క్రితం లాహోర్‌లో ముస్లింలకు ప్రత్యేక పాకిస్తాన్ కావాలని ముస్లిం లీగ్ తీర్మానించింది.

వాక్‌లో కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర, అతివాద, మితవాదవర్గాలు మూడవ శక్తిగా పని చేస్తున్నాయని రక్షణ మంత్రి అస్గర్ రెహమాన్‌ఖాన్ నేటిరాత్రి రావల్పిండి పత్రికల వారికి చెప్పారు.

అయూబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారానికి తయారవుతున్నదనీ, శాంతి భద్రతల నిమిత్తం అయూబ్ వెంటనే పదవి నుండి తొలగిస్తేనే పాక్ మాజీ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ అలీభుట్టో నేను మరో సారి తన డిమాండును పునరుద్ఘాటించారు.

కేంద్రపాలిత ప్రాంతాల్లో లాటరీలకు తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 23

లాటరీలు నడుపుకొనుటకు అనుమతిందవలసిందిగా కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, హిమాచల ప్రదేశ్ చేసిన అభ్యర్థనలను కేంద్రప్రభుత్వం తిరస్కరించింది.

కేంద్రపాలిత ప్రాంతంగాని, యితర సంస్థలుగాని ప్రతిలాటరీనీ మొదలుపెట్టే ముందు కేంద్రప్రభుత్వ అనుమతి పొందవలసివుంది.

లాటరీలద్వారా వచ్చే ఆదాయాన్ని అభివృద్ధికరమైన పనులకు వుపయోగించాలనే మరోసారి తన డిమాండును పునరుద్ఘాటించారు.

హరియానా, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాలు రాబోవు ఆర్థిక సంవత్సరంలో లాటరీల ద్వారా 6 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశాయి.

క్రొత్తగా లాటరీలు నడుపుటకు దిగ్విజయించిన మహా రాష్ట్ర ప్రభుత్వం మొదటి రెండు త్రైమాసాలలో 2 కోట్ల 40 లక్షల ఆదాయం వస్తుందని ఆశిస్తోంది.

పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు లాటరీలద్వారా వచ్చేఆదాయం వివరాలు తెలియలేదు

లాటరీలద్వారావచ్చే ఆదాయాన్ని వెనుకబడిన ప్రాంతాలలో మంచినీటి, విద్యుత్తు కి సౌకర్యాలకు వినియోగించాలని రాజస్థాన్ ప్రభుత్వం నిశ్చయించింది.

లాటరీ పద్ధతి ప్రజలలో చాలా ఆసక్తిని కలుగజేయుచున్నదని రాజస్థాన్ ఆర్థికమంత్రి శ్రీ యమ్. మాథుర్ తెలియజేశారు. కాని తమిళనాడులో లాటరీపై ప్రజల ఆసక్తి తగ్గుతున్న దన్నాడు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేరళకు లాటరీలద్వారా 2 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా.

యువతరం సమస్యల పరిశీలనకు

జాతీయస్థాయిలో సమితి ఏర్పాటు

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22

యువతరం వారి సమస్యలను పరిశీలించేందుకుగాను 20 మంది విద్యావేత్తలు, విద్యార్థి, యువజన ప్రతినిధులు 20 మందితో కూడిన ఒక జాతీయ స్థాయి సమితిని జాతీయ సమైక్యతా సమితి ఏర్పాటు చెయ్యనున్నది.

కేంద్ర విద్యా, యువజన వ్యవహారాల మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు భారత యువజన సమితి ద్వైవార్షిక సమావేశంలో నేడిక్కడ యీ విషయం ప్రకటించారు.

నిరుద్యోగ సమస్యను గురించి ప్రస్తావించి, ఎక్కువ శక్తులు, మరింత పొదుపు, మరింతగా వనరుల సేకరణ కోసం యువజన సంఘాలు కృషిచేసి, ఆర్థికాభివృద్ధి వేగాన్ని త్వరిత పరచడం మొక్కుబడి నిరుద్యోగ సమస్యకు పరిష్కారమార్గమని డా॥రావ్ చెప్పారు.

బూజుపట్టిన ప్రస్తుత పన్నుల విధానంలో తీవ్రమైన మార్పులవసరమని ఆయనఅన్నారు.

20 ఏళ్లుగా యువజన విద్యార్థి సమస్యలను నిర్లక్ష్యం చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఆయన విమర్శించారు.

ఖాదీ బోర్డులకు ప్రభుత్వ సహాయం

శ్రీ ఫక్రుద్దీన్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 22

అఖిలభారత ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు 55 వ సమావేశం నేడిక్కడ జరిగింది. బోర్డుఅధ్యక్షులు శ్రీ యు.ఎన్. ఢేబర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. పారిశ్రామికాభివృద్ధి కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ సమావేశంలో మాట్లాడుతూ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి సాధ్యమైనంత వరకు సహాయాన్ని సహకారాన్ని అందించడ గలమని హామీ యిచ్చారు.

మనలాటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ పరిశ్రమల ప్రాధాన్యత చాలావుంది. భారతదేశంలో ఈ పరిశ్రమలవల్ల 25 లక్షల మందికి ఉపాధి కల్పించబడింది. అయితే, నిరుద్యోగంతో పోల్చుకుంటే ఈ అభివృద్ధి అల్పమే అవుతుందని మంత్రి చెప్పారు. అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టియిరా హెచ్చు ఉద్యోగవనరులను కల్పించవలసి వుంటుందని ఆయన అన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలపై పెట్టుబడి గిట్టుబడులాభిస్తుందని ఆయన అన్నారు.

నక్సల్‌బరీ వాదుల కార్యకలాపాలు

ఒరిస్సా ప్రభుత్వ ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 21

ఒరిస్సా సరిహద్దున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలలో నక్సల్‌బరీ వాదుల కార్యకలాపాలు ఒరిస్సా ప్రభుత్వానికి ఆందోళనకరంగా ఉన్నాయని, ఒరిస్సా ప్రభుత్వం తగిన చర్యలను తీసుకుంటున్నదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. యన్. సింగ్‌దేవ్ నేడిక్కడ అన్నారు.

ఒరిస్సా కూడా దేవో ఒకటి చేయడానికి నక్సల్‌బరీవాదులు ప్రయత్నించారని అయితే వారి పథకం వైఫల్యం తెందిందని అన్నారు.

కొంతమంది నక్సల్‌బరీ నాయకులు రహస్య స్థావరాలకు వెళ్ళారనీ, వారిని పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

నక్సల్‌బరీ వాదుల కార్యకలాపాలు

మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 21

దేశంలో పబ్లిక్ పాఠశాలలను ఎత్తివేయాలనే సూచనను కేంద్ర విద్యామంత్రి వి. కె. ఆర్. వి. రావ్ నేడు తిరస్కరించారు. విద్యార్థుల అశాంతిని గురించి జరగనంగ్ సభ్యుడు శ్రీ గోయల్ లేవనెత్తగా శ్రీ రావ్ పబ్లిక్ స్కూళ్ళు బాగానే పనిచేస్తున్నాయని చెప్పారు.

ఆ పాఠశాలలలో ధనికుల బిడ్డలు చేరడం వల్ల అలాంటి వుంచి స్కూళ్ళను రద్దుచేయగలరా అనే దయం వస్తూంది అని అన్నారాయన. ఉచిత విద్య, స్కాలర్ షిప్పులను ప్రవేశపెట్టేలాగు ఆ పాఠశాలలను కోరడమొక్కటే మార్గమని ఆయన అన్నారు. విద్యార్థులలో అశాంతికి కారణాలను కనుగొనడానికి ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని మంత్రి చెప్పారు. అన్ని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటుచేసి వారి సమస్యలగురించి చర్చిస్తామని ఆయన అన్నారు.

అన్ని కళాశాలల విద్యార్థుల అన్ని విద్యార్థి సంఘాల ప్రతినిధులను, యువజన సంఘాల ప్రతినిధులను పిలిచి వారితో చర్చించి దీనికి పరిష్కారమార్గాన్ని అన్వేషిస్తామని మంత్రి చెప్పారు.

చర్చలలో శ్రీ ఎ. శ్రీధరన్ (యమ్. యమ్. ఎ.) శ్రీ ఓ. పి. త్యాగి (జ. స.) శ్రీ వి. బి. దేవ్ (కాం) లు పాల్గొన్నారు.

పబ్లిక్‌స్కూళ్ళ రద్దుకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 21

దేశంలో పబ్లిక్ పాఠశాలలను ఎత్తివేయాలనే సూచనను కేంద్ర విద్యామంత్రి వి. కె. ఆర్. వి. రావ్ నేడు తిరస్కరించారు. విద్యార్థుల అశాంతిని గురించి జరనంగ్ సభ్యుడు శ్రీ గోయల్ లేవనెత్తగా శ్రీ రావ్ పబ్లిక్ స్కూళ్ళు బాగానే పనిచేస్తున్నాయని చెప్పారు.

ఆ పాఠశాలలలో ధనికుల బిడ్డలు చేరడం వల్ల అలాంటి వుంచి స్కూళ్ళను రద్దుచేయగలరా అనే దయం వస్తూంది అని అన్నారాయన. ఉచిత విద్య, స్కాలర్ షిప్పులను ప్రవేశపెట్టేలాగు ఆ పాఠశాలలను కోరడమొక్కటే మార్గమని ఆయన అన్నారు. విద్యార్థులలో అశాంతికి కారణాలను కనుగొనడానికి ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని మంత్రి చెప్పారు. అన్ని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటుచేసి వారి సమస్యలగురించి చర్చిస్తామని ఆయన అన్నారు.

అన్ని కళాశాలల విద్యార్థుల అన్ని విద్యార్థి సంఘాల ప్రతినిధులను, యువజన సంఘాల ప్రతినిధులను పిలిచి వారితో చర్చించి దీనికి పరిష్కారమార్గాన్ని అన్వేషిస్తామని మంత్రి చెప్పారు.

చర్చలలో శ్రీ ఎ. శ్రీధరన్ (యమ్. యమ్. ఎ.) శ్రీ ఓ. పి. త్యాగి (జ. స.) శ్రీ వి. బి. దేవ్ (కాం) లు పాల్గొన్నారు.

మైసూరు రాష్ట్రంలోని సూరత్‌కల్‌లో పబ్లిక్‌సర్వెంట్స్ కంపెనీ గేదెల పరుగు పందెమ్ని ఈనెల 23 న నిర్వహిస్తారు.

ఉక్కు ఉత్పత్తుల పెంపుకు బృహత్తర పథకం

న్యూఢిల్లీ, మార్చి 22

1969-70 లలో అమ్మకానికి వీలైనఉక్కును అదనంగా 10 లక్షల టన్నులు ఉత్పత్తిచేసే మహత్తర పథకానికి హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ తుదిరూప మిచ్చిందని అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

రాబోయే సంవత్సర కాలంలో ఉక్కు ఉత్పత్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అధికసంస్థితులు. అన్నిటిని పరిగణనలోకి తీసుకొని హెచ్చు ఉత్పత్తులకు విస్తరించుట జరిగింది

గత రెండు సంవత్సరాల ఉక్కు ఉత్పత్తుల 25 లక్షల టన్నులు కాగా అది వచ్చే సంవత్సరానికి 31 లక్షల టన్నులకు పెరుగుతుంది.

వ్యాపార సంస్థలను విస్తృత పరచడానికి స్టీల్ లిమిటెడ్ సంకల్పించింది. అందులో భాగంగా దుర్గాపూర్, బిలాయ్, రూర్కెలాలలో జనరల్ మేనేజర్లు హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్‌లో సభ్యులుగా వుంటారు, విశాఖపట్నం నిర్మాణంయతులో వీరు తోడ్పడతారు.

అర్థిక, వాణిజ్య కార్యక్రమాల నిర్వహణకు ముగ్గురు పూర్తికాలంగల డైరెక్టర్లు వివిధ ప్రాంతాలలో వుంటారు. వీరు త్వరలోనే నియమింపబడతారు. సాంకేతిక నిపుణులు గావడానికి ఒక కర్మాగారంనుండి మరో కర్మాగారానికి మార్పులు కూడా జరుగుతాయి. మేనేజింగ్ డైరెక్టరుగా ఒక ప్రత్యేక నిర్వహణ పథకం ఏర్పాటు ఆలోచనలో వుంది.

ఈ పథకానికి యింకా ఆమోదాలు గడువు వుండనగానే బొకారోలో అప్పుడే పని ప్రారంభమైంది. 1971 నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, 2 బోర్డ్ బట్టీలు, బైప్రొడక్టు కర్మాగారం, నలుగగొట్టే సౌకర్యాలు సమకూరుతాయి. ఒక సంవత్సరం తరువాత మొదటి దశ పూర్తి అవు

రేడియో

మంగళవారం మార్చి 25
శక 1891 ★ చైత్రం 4

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని - రామకర్ణాటకం, గణేశస్తుతి; 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా: 7.15 వై. సు బహ్మణ్యం - వేణువు; 7.45 సంగీతకీర్తన - జూ. యల్లరు; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 పోలేటి వెంకటేశ్వర్లు 9.15 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన, సమాప్తి.

సాయంత్రం: 5.30 వై. మహ్మణ్యం వేణువు; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణకాలక్షేపం (రామాయణము నుండి); 6.30 కల్పలత; 7.00 తె. వా: 7.15 ఎం.ఎస్.సీమలు; 7.45 రేడియోవార్తావాహిని; 8.00 ఆంగ్లం; 8.10 పిఠాపురం సంగీతం; 8.15 రిల్లీనుండి రిలే; 8.25 గానసుధ; 8.35 ఈరోజు పార్లమెంటులో; 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 లలితసంగీతం; 9.30 హై. రిలే; 10.30 ఆం. వా: 10.35 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం. మంగళధ్వని; 6.35 భక్తిరంజని; 7.00 తె. వా: 7.15 వి. రిలే; 7.45 సంకీర్తనం; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా: 8.15 ఆం. వా; 8.30 వి. రిలే; 9.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 వనితావాణి: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ కడపటి మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారము; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా: 7.15 ఉద్యోగకరం - ఆర్. సుశీలారాణి; 7.30 లలిత సంగీతం - ఎస్. నళిని, బృందం; 7.45 వార్తావాహిని; 8.00 మీరు కోరినపాటలు; 8.30 గానసుధ; 8.45 హిం. వా: (కడప. విశాఖపట్టణాలకు మాత్రమే): 9.00 ఆం. వా: 9.15 వాద్య సంగీతం; 9.30 నాటక సప్తాహం - కంఠాభరణము; 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 ఆం. వా: 6.45 సుగమ సంగీత్; 7.00 తె. యమ్. దొమింగో - వయొలిన్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత్; 2.10 ఉ. వా: 2.20 శాస్త్రీయ సంగీత్; 2.30 స్త్రీల కార్యక్రమం (హిందీ); 3.00 సమాప్తి.

రాత్రి: 8.00 రామ్ కిశన్ పూరా ప్రసంగం హిందీ; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 వాద్యసంగీత్; 8.30 ఈరోజు పార్లమెంటులో 8.45 హిం. వా: 9.00 చిత్రగీత్ సే; 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 జె. ఎమ్. దొమింగో - వయొలిన్; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని; 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి. ఎమ్. ఎ. మజీద్; 7.30 మదురై మణి అయ్యర్, మాయూరం గోవిందరాజస్వామి - వయొలిన్, సి.ఎస్. మురుగభూపతి మృదంగం పాల్గొట్ వి. ఎ. సుందరం - ఘటం; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 సమాప్తి.

(211.3 మీ 1420 కి. సై

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 ఆం వా: 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై)

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ తెయిదిగళ్; 6.30 నాట్యశాస్త్రాత్మక కార్యక్రమం - గ్రామ పునర్నిర్మాణము ప్రసంగం; 7.00 తె. వా: 7.15 వి. సుందర; 7.40 చిత్రాలు; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 ఇతర ప్రాంత సంగీత; 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 పాశ్చాత్య సంగీత; 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన. ప్రసార సమాప్తి.

తూ. పాకిస్తాన్‌లో 140 మంది మృతి

బి. బి. సి రేడియో ప్రసారం

న్యూఢిల్లీ, మార్చి 23

ఈ ఒక్క నెలలోనే తూర్పు పాకిస్తానులో 140 మంది మరణించారని బి. బి. సి. గత రాత్రి ఒక ప్రసారంలో మాసిటుగా చేసింది

కరాచీలో అయూబ్‌ఖాన్ అనుయాయులు వ్యతిరేక ప్రదర్శనల మధ్య జరిగిన సంఘర్షణలో నలుగురు వ్యక్తులు తుపాకీ కాల్పులలో గాయపడ్డారని బి. బి. సి. పేర్కొంది.

వినోదపు పన్ను తగ్గింపుకై అభ్యర్థన

శ్రీ టి. హార్ చే

బొంబాయి, మార్చి 22

ప్రజల దేశ బలనచిత్ర పరిశ్రమ అభిరుచులకు అనుగుణంగా సినిమాలపై విధించే అదనపు వినోదపుపన్నును తగ్గించాలని కోరుతూ భారతీయ్ చిత్రాల ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీ బి. ఎస్. టి. హార్ దేశంలో వివిధ ముఖ్యమంత్రులకు, రాష్ట్ర ఆర్థిక మంత్రులకు తంతిద్వారా విజ్ఞప్తి చేశారు.

వినోదపు పన్ను తగ్గించినందువల్లగాని, స్థిరీకరించినందువల్లగాని ప్రభుత్వ రెవిన్యూ పద్దులకేమీ నష్టంరాదు. అంతే కాకుండా ప్రజలు తమ వినోదం కోసం హెచ్చు మొత్తాన్ని ఖర్చు పెట్టడానికి అవకాశాన్ని కల్గిస్తుందని తంతిలో ఆయన చెప్పారు.

సినిమా వినోదం శేలిక చేయడంవల్ల యువకులకు, గ్రామీకులకు చక్కని అవకాశం దొరుకుతుంది. భారీ సమయాలలో వారు సినిమాలను తప్పనిసరిగా చూస్తారు. తద్వారా విద్యార్థి, కార్మిక ఆశాంతిని తొలగించవచ్చునని ఆయన సూచించారు. దీ వల్ల పిరిం పరిశ్రమకూడా అభివృద్ధిచెంది మంచి వాతావరణాన్ని కల్గిస్తుందని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాలలో బడ్జెట్ ప్రతిపాదనలు ప్రభుత్వ, శాసనసభల ఎదిటలనలో వున్నాయి. కాబట్టి సినిమాలపై వినోదపు పన్నును తగ్గించే అవకాశాన్ని కూడా ప్రభుత్వాలు కల్గించాలని ఆయన కోరారు.

విద్యార్థి యూనియన్లను చట్టబద్ధంచేసే బిల్లు

లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ మార్చి 21

విద్యార్థి యూనియన్‌లను చట్టబద్ధం చేస్తూ, ఉపాధ్యాయ విద్యార్థి సంయుక్త కమిటీలు, విశ్వవిద్యాలయ సంఘాలలో విద్యార్థుల సహకారాలను నెలకొల్పుట గురించి ప్రవేశపెట్టిన శ్రీ మధుర్ మాయే విశ్వవిద్యాలయాల (విద్యార్థుల భాగస్వామ్యం) బిల్లును లోక్‌సభలో హెచ్చు మద్దతు లభించే అవకాశం వుంది.

విద్యార్థులలో ఆశాంతికి ముఖ్య కారణమైన నిరుద్యోగాన్ని తొలగించడంవల్ల ఆశాంతి తగ్గించవచ్చని శ్రీ లిమాయే ప్రభృతులు అన్నారు. విద్యార్థులు విశ్వవిద్యాలయ నిర్వాహకులుగా వుండడాన్ని తాము వ్యతిరేకిస్తామని చెబుతున్న జైపాల్‌సింగ్ (కాం) డా॥ నంతోషం (స్వ)ల వాదాన్ని వారు ఖండించారు.

విద్యార్థులు చదువుకోవడానికే గాని పరిపాలించడానికి కాదు. ఆశాంతికి అనేక కారణాలున్నాయి. వాటిలో విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల ప్రాతినిధ్యం లేకపోవడం ఒకటి.

విద్యార్థులదచువు అయిపోయాక నిరుద్యోగులుగా వుండడమే దేశంలో అశాంతికి కారణమని శ్రీ రణ్‌ధీర్ సింగ్ (కాం) బిల్లును సమర్థిస్తూ చెప్పారు.

నేటి విద్యలో నీతి జాతీయత లేవని. విద్యార్థులలో నిరాశ వుండినందు వల్లనే అశాంతి ప్రబలుతోందని శ్రీ బలరాజ్ మధోక్ (జ. స) అన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యానికి రాజకీయ నాయకులే కారణం. విద్యార్థుల పాత్ర విద్యా విధానంలో అసంతృప్తిని రేపుతోందని బిల్లును వ్యతిరేకిస్తూ శ్రీ జైపాల్‌సింగ్ చెప్పారు. విశ్వవిద్యాలయమును తామే నిర్వహించడంవల్ల విద్యార్థులు దేశానికి ఎనలేని గౌరవాన్ని సంపాదించి పెట్టిన వారౌతారని శ్రీ శకీరూషన్ (కాం) అన్నారు.

అంతర్జాతీయ బాలల చిత్రకళా ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 23

శంకర్స్‌వీక్లీ వారు ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బాలల చిత్రకళా ప్రదర్శనకి ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నిన్న ప్రారంభోత్సవం చేశారు

దాదాపు 90 దేశాలనుండి 1 లక్ష 50 వేల చిత్రాలు ఈ పోటీకి పంపబడ్డాయి. వాటిలో 1800 చిత్రాలను ఎన్నిక చేశారు.

శ్రీ దేశాయ్ మాట్లాడుతూ బాలలలో సత్ప్రవృత్తిని కెరటిలించడంద్వారా, ప్రపంచంలోని ఈర్ష్య, ద్వేషాలను తొలగించి, అనంద నిలయంగా మార్చవచ్చునన్నారు. ప్రదర్శనను ఏర్పాటుచేసిన శ్రీ శంకర్ పిళ్ళను ఆయన అభినందించారు.

3 పంటలకు నీటి సరఫరా

సానుభూతితో పరిశీలించ గలమని కలెక్టర్ వెల్లడి

విజయవాడ, మార్చి 22

కృష్ణాజిల్లాలో మూడుపంటల ఎత్తకం పట్ల రైతులు కనబడుతున్నప్పుడు అన్ని హర్షదాయకమనీ జిల్లా పరిషత్‌వారి కాలువల ద్వారా నీటి సరఫరాచేసే బాధ్యత కూడా వహిస్తానని కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి చెప్పారు. గ్రామాల విద్యుద్దీకరణ పథకాలకు పూర్తి ఖర్చును గ్రామీణులే భరించవలసి వుంటుందన్నారు.

సమావేశానికి హాజరైన రైతులు నీటి సరఫరా కాలువలను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు విద్యుత్ సరఫరా విషయంలో వివాదాన్ని కొంత సులభతరం చేయాలని కూడా కోరారు.

సమితి అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు మాట్లాడుతూ సమితికి జిల్లా అభివృద్ధిబోర్డు బకాయి ఉన్న 80 వేల రూపాయలు జిల్లా పరిషత్ ద్వారా విడుదల చేయించాలనీ కోరారు. అందు వల్ల సమితి ప్రాంతంలో పాఠశాల భవనాల నిర్మాణం పూర్తి చేయవచ్చు నన్నారు.

జిల్లాబోర్డుసభ్యులు ఇందుపల్లి, కసిలేశ్వరపురం, ముదునూరు గ్రామాలలో వర్షపాటు రాదు. నీటిసరఫరా హామీయిస్తే 1600 ఎకరాలలో 3 పంటలు వచ్చే అవకాశముంది వండించవలసిన ఇందువల్ల గ్రామరైతులు హామీ ఇచ్చారు.

ప్రాంతీయ పశుగణ అభివృద్ధి యూనిట్ భవనాన్ని పూర్తిచేసుకునేందుకు పంచాయతీ నిధులనుండి 3 వేల రూపాయలు ఖర్చు పెట్టుకోవటానికి అనుమతి మంజూరు చేయాల్సిందిగా కసిలేశ్వరపురం పంచాయతీ కలెక్టరును కోరింది

కంచికచర్లలో అగ్ని ప్రమాదం

రాత్రి 10-30 ప్రాంతంలో

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ మార్చి 22

విజయవాడకు సమీపంలో గల కంచికచర్ల ఊరి మధ్యలో నేడు అగ్నిప్రమాదం జరిగిందని నేటి రాత్రి 10.30 కు విజయవాడ అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందింది. వెంటనే ఫైర్ ఆఫీసర్ శ్రీ జయ విజయరావు నాయకత్వాన విజయవాడనుండి ఫైర్ ఇంజన్లు కంచికచర్లకు బయలుదేరాయి.

అయితాను ఇళ్ళకు అగ్ని వ్యాపించిందని సమాచారం ద్వారా తెలుస్తున్నది. అక్కడి బావులలో నీళ్ళు లేవని కూడా తెలుస్తున్నది. ప్రమాదంవల్ల నష్టాల వివరాలు ఇంకా అందలేదు.

సోవియట్ మిస్సిలీ పాటవం

అమెరికా కంగారు

న్యూఢిల్లీ, మార్చి 21

అమెరికా మిస్సిలీ స్థావరాలన్నింటినీ ధ్వంసం చేయగల అంతర్ఖండాంతర మిస్సిలీలను సోవియట్ యూనియన్ నెలకొల్పుతున్నదని అమెరికా రక్షణ మంత్రి మెక్నమారా లెయిడ్డు అన్నారు.

కాకాసోవియట్ రూపొందించిన "యస్. యస్. 9" సమూన మిస్సిలీ అత్యంత శక్తివంతమైందని, 1945 లో హిరోషిమాపై అమెరికావేసిన అటంబాంబుకంటే దీని శక్తి మెయ్యిరెట్లు అధికమని ఆస్ట్రేలియా రేడియో ప్రకటించింది.

ఢిల్లీలో అమెరికా కొత్త రాయబారిగా కెన్నెత్ కీటింగ్?

వాషింగ్‌టన్, మార్చి 21

భారతదేశంలో అమెరికా రాయబారిగా మాజీ సెనేటర్ కెన్నెత్ బి. కీటింగ్‌ను అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నియమించవచ్చునని నే డిక్కడ అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.

కీటింగ్ 1964 లో రాబర్ట్ కెన్నెడీపై పోటీచేసి ఓడిపోక ముందు 18 ఏండ్లపాటు అమెరికా పార్లమెంటు సభ్యుడుగా వున్నారు.

రిపబ్లికన్ పార్టీలో లిబరల్ ధోరణికి ప్రాతినిధ్యం వహించేవ్యక్తిగా ఇతనికి ప్రతీతి వుంది.

ఇంత క్రితం ఇతనికి దౌత్యరంగంలో అనుభవం ఏమీలేదు.

చెస్టర్‌బౌల్స్‌స్థానే ఇతణ్ణి నిక్సన్ నియమించనున్నారు బౌల్స్ 1963 నుంచి ఢిల్లీలో రాయబారిగా వుంటున్నారు

కేంద్ర ఉద్యోగులు

'సమ్మెలో పాల్గొన్నవారిని వెంటనే పనిలోకి తీసుకోవాలి'

వివిధ పార్టీలకు చెందిన 30 మంది నాయకుల డిమాండ్

పాట్నా, మార్చి 23

సెప్టెంబర్ సమ్మె సందర్భంగా ఉద్యోగాల నుంచి తొలగించబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులపట్ల ఉదారంగా ప్రవర్తించాలన్న మంత్రివర్గ ఉత్తర్వును వెంటనే అమలు జరపాలని వివిధ పార్టీలకు చెందిన 30 మంది నాయకులు నిన్న ఒక సంయుక్త ప్రకటనలో కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాను, హోమ్ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లాను డిమాండు చేశారు.

సంయుక్త ప్రకటనలో సంతకాలు చేసిన వారిలో త్రిపురలు శిశర్‌కుమార్ (పి ఎస్.పి) లఖన్ లాల్ కపూర్ (పి.ఎస్.పి.), లోగేంద్ర రూ (కమ్యూనిస్టు) కర్పూరీ ఠాకూర్ (ఎస్. ఎస్. పి. నాయకుడు) కమ్యూనిస్టు నాయకులు సునిల్ ముఖర్జీ, బీహార్ రాష్ట్ర పి. ఎస్. పి. చైర్మన్ సురాజ్ నారాయణ్ సింగ్, ఇందిరా కుమార్ (ఎస్. ఎస్. పి.) రాజా కృష్ణ ప్రసాద్ సింగ్ (కాంగ్రెసు) రామ్‌సుందర్ దాస్ (పి. ఎస్. పి.) ప్రభృతులున్నారు.

బీహార్‌లో సమ్మె శాంతియుతంగా జరగడం వల్ల నస్పెన్షన్, రిప్రెజెంటేషన్ ఆర్డర్లు ఉపసంహరించుకోవడంలో ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని వారు పేర్కొన్నారు. సర్టిఫికెట్ కోర్టు తీర్పు ఇచ్చిన ఉద్యోగులను వెంటనే తిరిగి పనిలోకి చేర్చుకోవాలని వారు తెలియజేశారు.

ఫర్క్కా బ్యారేజి వివాదం

ఇండియా పాకిస్తాన్ కార్యదర్శులస్థాయి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 23

ఫర్క్కాబ్యారేజి విషయంపై భారత, పాకిస్తాన్‌ల మధ్య కార్యదర్శుల స్థాయిలో ఇస్లామాబాద్‌లో జరుగుతున్న చర్చలు నేడు కూడా కొనసాగాయి. నిన్నటి సమావేశం మూడుగంటలపాటు జరిగింది.

ఈరోజు గూడా చర్చలు కొనసాగుతాయని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

మద్యపాన నిషేధం అమలుకు దేశవ్యాపిత ఉద్యమం

పాట్నా, మార్చి 23

భారతీయ మద్యపాన నిషేధ సంఘం వారు, మద్యపాన నిషేధాన్ని బలపరుస్తూ దేశ వ్యాపితంగా సంతకాల ఉద్యమాన్ని, పికెటింగులను, సత్యాగ్రహాలను చేయుటకు నిశ్చయించినట్లు. తూర్పు మండల మద్యపాన నిషేధ సంఘ కార్యదర్శి శ్రీ రామ్‌నందన్ సింగ్ తెలియజేశారు.

మద్యపాన నిషేధానికి రాష్ట్రాంగంలో వున్న సూత్రాలు అమలు జరిగేటట్లు చేయటానికి తాము ఉద్యమాన్ని తలపెట్టినట్లు ఆయన ఒక ప్రకటనద్వారా తెలియచేశారు.

మద్రాసు, గుజరాత్, రాజస్థాన్, హరియానాలలో ఈ ఉద్యమం జరుగనున్నది. మద్రాసు, గుజరాత్ రాష్ట్రాలలో మద్యపానాన్ని నిషేధించారని, రాజస్థాన్, హరియానాలలో అంచెలంచలుగా 1972 నాటికి మద్యపాన నిషేధాన్ని అమలు చేయుటకు నిశ్చయించారని ఆయన తెలియజేశారు.

బీహార్‌లో సత్వరమే మద్యపానాన్ని నిషేధించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ హరిహర ప్రసాద్‌సింగును విజ్ఞప్తి చేశారు. మద్యపానాన్ని నిషేధించకపోతే సోవియటీకరణ అనే నినాదానికి అర్థం లేదన్నారు.

కరీంనగర్ సమితి ప్రాంతంలో 5 ఇరిగేషన్ పథకాలు

జిల్లా అభివృద్ధి బోర్డు సిఫార్సు

హైదరాబాద్, మార్చి 22

కరీంనగర్ పంచాయితీ సమితి ప్రాంతంలో ఐదు ఇరిగేషన్ పథకాలను చేపట్టవలసిందిగా కరీంనగర్ జిల్లా అభివృద్ధి బోర్డు, రాష్ట్ర అభివృద్ధి బోర్డును సిఫార్సు చేసింది.

వీటిని చేపట్టేందుకు రు. 10.90 000 వ్యయం అవుతుంది. యిటీవల జిల్లా కలెక్టర్ శ్రీ మాలకొండయ్య అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశంలో ఈ సిఫార్సు చేశారు.

ఈ పథకాలవలన దాదాపు 3.20 000 యకరాల భూమికి ఇరిగేషన్ సౌకర్యాలు లభిస్తాయి.

జిల్లాలోని 728 గ్రామాలలోవున్న 911 బావులనులోతుచేయాలనికూడా నిర్ణయించారు. అందుకు 2 82 000 రూపాయలను జిల్లా అభివృద్ధి బోర్డు కేటాయించింది. కరువుసహాయ కార్యక్రమాల పరిస్థితులను కూడా బోర్డు సమీక్షించింది.

రు 200 మించి ఆదాయం గలవారికి గృహనిర్మాణం

న్యూఢిల్లీ, మార్చి 22

ప్రభుత్వోద్యోగుల పరిస్థితులు అధమపక్షం దేశంలోని రు. 200 అంతకుమించి ఆదాయంగల వ్యక్తులందరికి వాయిదాల చెల్లింపు పద్ధతిపై గృహాలను నిర్మించి యిచ్చుటకు ఏర్పాట్లు జరగాలని గృహ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ షా చెప్పారు

జాతీయ గృహనిర్మాణ సంస్థ వారు ఏర్పాటుచేసిన గృహనిర్మాణ శిక్షణ కోర్సు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన స్నాతకోత్సవానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ షా పై విధంగా తెలియజేశారు.

వివిధ దేశాలకు చెందిన 27 మందికి ఎట్టలను అందజేశారు. పారిశ్రామికీకరణ ద్వారా వ్యవసాయోత్పత్తులను పెంచుటద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందగలదన్నారు. సత్వర పారిశ్రామికీకరణవల్ల ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడుతవని వాటిని అదుపులో నుంచుటకు నిత్యావసర వస్తువులను అధికంగా ఉత్పత్తి చేయుట, నిర్బంధ పొదుపును అమలు పరచుట చేయాలన్నారు.

ప్రైవేటు రంగానికి ప్రభుత్వ పరిశ్రమలు:

ఇవ్వటం జరగదని మైసూర్ పరిశ్రమల మంత్రి ప్రకటన

బెంగుళూర్, మార్చి 23

మంగళూర్‌లోని కెయింట్ ఎరువుల ఫ్యాక్టరీ కుదుర్చుకున్న విదేశీ సహకార ఒప్పందాన్ని కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించింది.

ఈ విషయాన్ని పరిశ్రమల మంత్రి శ్రీ యం. రాజశేఖర్‌మూర్తి నిన్న మైసూరు అసెంబ్లీలో వెల్లడించారు. రు. 67 కోట్లు, రు. 25 కోట్లు ఖర్చు అయ్యే కుదిరిముఖ్ ఇనుపఖనిజం ఫ్యాక్టరీని, దిన్నిగుడై ఇనుపఖనిజం ఫ్యాక్టరీనికూడా ఉపసంఘం ఆమోదించినట్టు మంత్రి పేర్కొన్నారు.

అమ్మోనియా సల్ఫేటు ఉత్పత్తిచేసే నిమిత్తం ఎరువుల ఫ్యాక్టరీని రెండుగా విభజించడంపైకూడా ఉపసంఘం ఆమోదించిందన్నారు.

గ్రాంటులపై జరిగిన చర్చలలో శ్రీ రాజశేఖరమూర్తి సమాధానమిస్తూ ప్రభుత్వ అధ్యక్షుడు నడిచే పరిశ్రమలను ప్రయివేటు రంగానికి కట్టబెడతామని ప్రభుత్వం ఎన్నడూ ప్రకటించ లేదన్నారు.

పరిశ్రమలస్థితిగతులు అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ఒక వేళ ఇబ్బందులు నెదుర్కొంటే అప్పుడు ప్రైవేటు సంస్థలతో సహకరించవచ్చునన్నారు.

ప్రభుత్వ అధ్వర్యాన నడిచే పరిశ్రమలను సత్వరం ఒక్కసారి పూర్తిగా అవలోకిస్తే ప్రభుత్వం ఆర్థికంగా లాభిస్తోందన్న విషయం బాధపడుతుందన్నారు. 1951.52 నుంచి 66-67 వరకూ ప్రభుత్వం ఈ పరిశ్రమల స్థూలవిలువ రు. 2.523 లక్షలు నష్టరూపంలో లాభం పొందిందని తెలియజేశారు. దాదాపు రు. 1.073 లక్షల నికరాదాయం సంపాదించిందన్నారు

పింగాణీ పరిశ్రమాభివృద్ధికి క్రొత్త పథకాలు

న్యూఢిల్లీ, మార్చి 22

పింగాణీ ఎగుమతుల పెంపుదలకు సహేతుకమైన పథకాలను ప్రభుత్వం అలోచిస్తుందని కేంద్రవాణిజ్యం, సరఫరాలమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ నేడిక్కడ చెప్పారు.

భారత పింగాణీ ఉత్పత్తిరాష్ట్ర సంఘం, అఖిలభారత కుండలఉత్పత్తి దారుల సంఘం 33 వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ శ్రీ భగత్ పై విధంగా చెప్పారు.

దాహ్యావసరంలో యీ పరిశ్రమలపై తీవ్రపోటీవుంది. సముద్రాంతర వ్యాపారానికి పీటికి హెచ్చుగాఖర్చవుతూంది వాణిజ్యాభివృద్ధి నిధుల నుండి యీ ఖర్చులకొరకై ప్రభుత్వం కొంత వెచ్చించుకుందని ఆయన చెప్పారు. ప్రస్తుతమున్న దాటికంటే యింకా ఎక్కువగా పింగాణీ ఎగుమతులు చేసుటకు అంతకష్ట మేమీకాదు.

ఎగుమతులు 1966-67 లో 22 లక్షల రూపాయలువుంటే. అది 1968 డిసెంబరు నాటికి రు. 1 కోటివరకు పెరిగింది అని మంత్రి చెప్పారు.

పాక్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు ముర్షిద్ విజ్ఞప్తి

కరాచీ, మార్చి 23

సార్వత్రిక ఎన్నికలకు ముందు పరిపాలన నిమిత్తం తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని తూర్పు పాకిస్తాన్ మాజీ ప్రధాన న్యాయమూర్తి నిన్న ఢాకాలో అన్నారు.

ప్రస్తుత అరాచక పరిస్థితినుండి రక్షణ లేని పక్షంలో దేశం నామరూపాలు లేకుండా పోతుందని అన్నారు.

కొన్ని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అంటిపెట్టుకొని ఉన్నాయని కరాచీలో ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్ ఆరోపించారు.

జస్టిస్, అవామీ పార్టీల విలీనం?

షేక్ ముజిబుర్‌రహమాన్‌తో చర్చలు జరిపే నిమిత్తం అస్గర్‌ఖాన్ ఈనెల 28 న తూర్పుపాకిస్తాన్‌కు బయలుదేరుతారు. జస్టిస్ పార్టీ, అవామీ పార్టీలు కలిసిపోయే అవకాశాలున్నాయనీ, అస్గర్‌ఖాన్ ప్రయాణం అందుకే ఉద్దేశింపబడిందని తెలియ వచ్చింది.

ఈ రెండుపార్టీల విలీనంద్వారా తూర్పు పాక్‌లో ముజిబుర్‌రహమాన్, పశ్చిమ పాక్‌లో అస్గర్‌ఖాన్ ప్రజాదరణ పొందగలరని తెలుస్తున్నది.

బ్రెజిల్‌లో ఘోర రైలు ప్రమాదం

30 మంది దుర్మరణం

(ప్రయోసోలో) బ్రెజిల్ మార్చి. 21

బ్రెజిల్‌లోని సయోపౌలో పట్టణం వద్ద రెండు రైలు బండ్లు గుద్దుకోవటంతో 30 మంది దుర్మరణం పాలయ్యారు. 300 మంది పైగా గాయపడ్డారు.

దక్షిణ రైల్వేలో డీజిలైజేషన్

మద్రాసు మార్చి 21

దక్షిణరైల్వేలోని ప్రధానరైల్వేమార్గాలలో డీజిలు యింజన్ల రైళ్ళను నడుపుతామని చీఫ్ సూపరింటెండెంట్ శ్రీ జి. యస్. ఎ. సల్దనా నేడొక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

దక్షిణ రైల్వే విజయవాడ గేదగూడెం ఖర్చులో 60 శాతం డీజిల్ యింజనులతో నడుపుతారు ఒక నిర్ణీత పథకంతో మీటర్‌గేజ్‌నికూడా డీజిల్ బళ్ళు నడపడానికి ప్రయత్నం జరుగుతోంది. కెనడానుంచి 18 మీటర్‌గేజ్ డీజెలు బళ్ళు రావలసి వున్నాయి. అందులో 4 వచ్చాయి. మిగతావి యీ సంవత్సరాంతానికి చేరవచ్చు.

డీజిల్ ఇంజన్లను సంపాదించడంలో కొన్ని ఆటంకాలు రావడంవల్ల మద్రాసు కొచ్చిన్ మెయిల్, మద్రాసు - బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లను డీజిల్‌తో నడిపే అవకాశం సన్నగిల్లిందని ఆయన చెప్పారు.

సంపాదన, పొదుపులవల్ల 1967-68లో 14 కోట్ల రూపాయలు నష్టాన్ని భర్తీ చేసింది.

మైసూరులో కిరోసిన్ కరువు

బెంగుళూరు, మార్చి 21

మైసూరు నగరంలో కిరసనాయిలు టిన్ను ఖరీదు రు. 20 నుంచి 25 వరకు అమ్ముతున్నట్లు ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎల్. శ్రీకాంతయ్య నేడు శాసన సభలో తెలియజేశారు. ఆహార పౌరసరఫరా శాఖమంత్రి శ్రీ విరభద్రప్ప షెట్టి. దానిపై అడిగిన ఆ వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ కిరసనాయిలు ఖర్చు పెరుగుటవల్ల, రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని మైసూరుకు నెలకు 14వేల టన్నులకు పెంచమని కోరినట్లు తెలియజేశారు

అజ్ఞాత నాగాల అణచివేతకు పథకం

గౌహతి మార్చి 21

మార్చి 18 న గౌహతిలో జరిగిన ఉన్నతాధికార సమావేశంలో అస్సాం, నాగాలాండ్ గవర్నరు శ్రీ బి. కె. నెహ్రూ, నాగాలాండ్ ముఖ్యమంత్రి హోకిషె సెమా తూర్పునైనికదళాల ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ మానెక్ షాలు పాల్గొన్నారు.

అజ్ఞాత నాగా నాయకులను పట్టుకోవడానికి గట్టి చర్యలు తీసుకోవాలని, బర్మా, భారత్ సరిహద్దులో వున్న నాగా విద్రోహులు నాగాలాండ్‌ను పారిపోకుండా నివారణ చర్యలు తీసుకోవడానికి వారు నిర్ణయించారు.

జనరల్ మోవు నాయకత్వం క్రింద చైనాలో శిక్షణ పొందిన 170 మంది అజ్ఞాత నాగాలను పట్టుకున్నామని, వారినుండి కొన్ని ఆయుధాలు స్వాధీనం చేసుకోబడ్డాయని ప్రభుత్వాధికారులు ధృవీకరించారు.

అజ్ఞాత నాగాప్రభుత్వ విదేశాంగ కార్యదర్శి నాయకత్వంక్రింద వున్న 200 మంది నాగాలను పట్టుకోవడానికి సరిహద్దు భద్రతాదళాలు ప్రయత్నిస్తున్నాయి. ఇంతకుముందు 200 మంది నాగాలను పట్టుకున్నారు. నాగాలాండులో ప్రవేశించిన బ్రిగేడియర్ థినోపెల్లి కోసం భద్రతాదళాలు వెదుకుతున్నాయి.

మరో 5 గురు నాగా విద్రోహుల పట్టివేత

సాయుధులైన మరో 5 గురు అజ్ఞాత నాగాలను భద్రతాదళాలు ఎలాంటి కాల్పులు జరుపకుండానే నిన్న పట్టుకున్నాయి. వారి వద్దనుండి చైనా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనపరచుకొన్నారు. వీరు రెండోముఠాలో వివారణ కమిషన్‌ను నియమించాలనీ తుదిపరిష్కారానికి త్రైపాక్షిక క్లయిమ్సు కమిషన్‌ను ఏర్పాటుచేయాలని అందులోవారి ప్రతినిధి దేశాలతోబాటు ఉభయ దేశాలు అ